


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**అమరావతి చంద్రబాబుకు బంగారు బాతు:**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 124 | సోమవారం 04 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


# ఈసారి సులువుగా నీట్..!

**జీవశాస్త్రంలో అత్యధిక మార్కులు వచ్చే అవకాశం..**
**రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే కఠినం**
**మధ్యస్తంగా భౌతిక శాస్త్రం ప్రశ్నలు**
**రాష్ట్రంలో ప్రశాంతంగా ముగిసిన పరీక్ష**

దేశంలోని వైద్యకళాశాల్లో ఎంబీబీఎస్, డెంటిస్ట్రీ తదితర కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం మోడరేట్‌గా ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. సాపేక్షంగా బయాలజీ సులువుగా ఉంది. చాలావరకు ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి అడిగారు. ఎక్కువ ప్రశ్నలు స్టేట్‌మెంట్ ఆధారంగా ఇవ్వడంతో బయాలజీలో సమాధానాలు గుర్తించేందుకు గంటసేపు పట్టింది. రసాయన శాస్త్రంలో అడిగిన ప్రశ్నల నిడివి ఎక్కువ కాగా వాటి స్థాయి ప్రామాణికంగా ఉంది. ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీల మధ్య సమతుల్యత పాటించారు. ఫిజిక్స్ మోడరేట్ నుంచి కష్టంగా ఉంది. స్టేట్‌మెంట్‌లు, డయాగ్రమ్‌ల ఆధారంగా ప్రశ్నలు ఉన్నాయి. కాలిక్యులేషన్స్ ఎక్కువ. కాగా, రాష్ట్రంలో నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ నుంచి మొత్తం 73,024 మంది రిజిస్టర్ చేసుకోగా.. 71,304మంది (97.64శాతం) పరీక్షకు హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,720 మంది గైర్హాజరయ్యారు. నిమిషం ఆలస్యం నిబంధనను అమలు చేయడంతో పలువురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. కన్నీరు పెట్టుకుంటూ నిరాశగా వెనుదిరిగారు. కాగా, విద్యార్థుల అంచనాలను తలకిందులు చేస్తూ ప్రశ్నపత్రం ఈసారి చాలా సులువుగా ఇచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబ్‌సలోని ప్రశ్నలనే ఎక్కువగా ఇచ్చారని చెబుతున్నారు. గతేడాది భౌతిక శాస్త్రం ప్రశ్నలు విద్యార్థులను బెంబేలెత్తించాయి. 12-15 ప్రశ్నలకు జవాబులు ఇవ్వడమే విద్యార్థులకు కష్టమైంది. ఈసారి భౌతికశాస్త్రం విభాగంలో 25-30 ప్రశ్నలకు సగటు విద్యార్థి కూడా సరైన జవాబులిచ్చేలా ప్రశ్నపత్రం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓ 4-5 ప్రశ్నలు మాత్రం విద్యార్థులను గందరగోళంలోకి నెట్టేలా ఉన్నాయని చెబుతున్నారు. ఇక, రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే ట్రిక్కీగా ఇవ్వగా.. విద్యార్థులు వీటిలో తప్పులు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# ఫ్యూచర్‌సిటీలో త్వరలో శంకుస్థాపనలు



**ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భవనాలకు ప్రారంభోత్సవాలు**
**లైఫ్‌సైన్సెస్ కంపెనీల పర్యావరణహిత పరిశోధనా కేంద్రాలు,ప్రధాన రోడ్లకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి**
**ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం ప్రారంభం**
**సింగరేణి ప్రధాన కార్యాలయ భవనానికి శంకుస్థాపన**

2లో

## మస్కట్ లో మహిళ వేదనకు స్పందించిన పవన్ కల్యాణ్



**మస్కట్‌లో వేధింపులకు గురవుతున్న అన్నమయ్య జిల్లా మహిళ**
**రక్షించాలంటూ పవన్ కళ్యాణ్‌కు వీడియో ద్వారా విజ్ఞప్తి**
**వెంటనే స్పందించి అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు**
**స్వదేశానికి రప్పించేందుకు వేగంగా చర్యలు**
**భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు**

కుటుంబ పోషణ కోసం మస్కట్ వెళ్లిన ఓ తెలుగు మహిళ అక్కడ తీవ్ర వేధింపులకు గురవుతూ, తనను కాపాడాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పంపిన వీడియో సందేశంపై ఆయన తక్షణమే స్పందించారు. ఆమెను వెంటనే స్వదేశానికి రప్పించాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం గ్రామానికి చెందిన దూదేకుల షెహనాజ్ అనే మహిళ, పని చేసే చోట యజమానుల వేధింపులు తాళలేకపోయింది. “పవన్ కల్యాణ్ అన్నా కాపాడన్నా“

## ఐటీ దిగాలు.. కొత్త ఉపాధి జిగేలు

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో ఇబ్బందులతో సరికొత్త బాటలో యువత**
**ఏఐ, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్ స్కిల్స్ వైపు చూపు**
**సౌర విద్యుత్, డ్రోన్ టెక్నాలజీకి డిమాండ్**
**విభిన్న స్వయం ఉపాధి మార్గాల్లోనూ అడుగులు**



తెలుగు రాష్ట్రాల్లో ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే చాలు.. అమెరికా విమానం ఎక్కడమో లేదా బెంగళూరు, హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగంలో చేరడమో లక్ష్యంగా ఉండేది. కానీ ఏఐ యుగంలో ఐటీ రంగం ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఐటీ దిగ్గజాలు కూడా ఖర్చుల కోత పేరుతో

# జగన్‌ది గొడ్డలి పార్టీ కాక మరేంటి?



## వైసీపీవి నేరపూరిత రాజకీయాలు
## రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరం: నసీర్ అహ్మద్

ఒక్క అవకాశ మంటూ అధికారంలోకి వచ్చి గొడ్డలి సంస్కృతిని పెంచి పోషించి నందుకే ప్రజలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని 11 సీట్లకు పరిమితం చేశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ ఎద్దేవా చేశారు. జగన్ పార్టీ గొడ్డలి పార్టీ కాక మరేమవుతుందని ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో నసీర్ అహ్మద్ మాట్లాడుతూ తమది గొడ్డలి పార్టీ కాదని మాజీ మంత్రి విడదల రజని చెప్పడం హాస్యాస్పదమన్నారు. సొంత బాబాయ్‌ని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర కలిగిన వైసీపీని గొడ్డలిపార్టీ అనక మరేమంటారని ప్రశ్నించారు. ఔధికారం కోసం కన్నవాళ్లను బజారుకు ఈడ్చి, అడ్డు వచ్చిన వారిని అంతమొందించే మనస్తత్వం జగన్‌దని ఆరోపించారు. పరిటాల రవి నుంచి వివేకా హత్య వరకు రక్త చరిత్రను జగన్ కొనసాగిస్తున్నాడన్నారు. పరిటాల రవి, వివేకా హత్య కేసుల్లో సాక్షులను సైతం అంతమొందిన చరిత్ర అతనిదని విమర్శించారు. బీసీ వర్గానికి చెందిన పారిశ్రామిక వేత్త బాలయ్య యాదవ్ వంటి సామాన్య కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి, శవాన్ని ఇంటికి పంపిన అమానవీయ సంస్కృతి వైసీపీదన్నారు. మాస్కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, ఆయన ప్రాణాలు పోయేలా చేశారని, గుంటూరు రమ్య, పలమనేరు మిస్బా, పులివెందుల నాగమ్మ.. ఇలా ఎందరో ఆడబిడ్డల హత్యలకు జగన్ పాలన కారణమని విమర్శించారు. నిందలు మోపి, మానసిక క్షోభకు గురిచేసి మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ప్రాణాలు తీసిన పాపం వైసీపీదేనన్నారు. సొంత పార్టీ నేతలను కూడా చిత్ర హింసలు పెట్టిన సైకో పార్టీ వైసీపీ అన్నారు. నేరపూరిత రాజకీయాలు చేస్తున్న జగన్, వైసీపీ రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని విమర్శించారు.

## కరీంనగర్ లో దొంగల బీభత్సం...

**కొన్ని నిమిషాల ముందు తాను అదే ప్రాంతంలో ఉన్నానన్న బండి సంజయ్**



**కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన**
**దోపిడీ యత్నాన్ని అడ్డుకోవడంతో సిబ్బందిపై దుండగుల దాడి**
**ఈ ఘటనలో సేల్స్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులకు గాయాలు**
**ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి**

# కేంద్ర ప్రభుత్వంపైనే భారం!

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవటంతో.. ఇప్పుడు అందరి దృ ష్టి రెండో దశ ప్రాజెక్టుపై పడింది. ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లో 100 శాతం వాటాలను విక్రయించినట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఇటీవల ప్రకటించారు. దీంతో ప్రతిపాదిత రెండో దశ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగి పోయాయి. ఇప్పుడు రెండో దశ డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)ను కేంద్రం ఎంత త్వరగా ఆమోదిస్తే అంత త్వరగా పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోంది. మొదటి దశకు అనుసంధానంగా రెండో దశలో మొత్తం 8 కారిడార్లతో కొత్తగా 162.5 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.



**మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్రం సహకారం కీలకం**
**డీపీఆర్ ఆమోదం, నిధుల సమీకరణకు చేయూత అవసరం**
**18శాతం వాటా నిధులతోపాటు 48శాతం రుణాలకు పూచీకత్తు**
**మొదటి దశ టేకోవర్‌తో రెండో దశకు ఎదురుచూపులు**

# ఐటీ దిగాలు..కొత్త ఉపాధి జిగేలు

ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతుంటే.. ఆ నిరాశ మధ్య యువత 'నైపుణ్యాల' పెంపుతో సరికొత్త ఉపాధి మార్గాలను వెతుక్కుంటోంది. మార్కెట్ అవసరాలను గుర్తించి స్వయం ఉపాధి దిశగానూ అడుగులు వేస్తోంది. ప్రస్తుతం కంపెనీలు డిగ్రీ పట్టా కంటే 'స్కిల్ (నైపుణ్యం)'కే ప్రాధాన్యత ఇస్తున్నాయి. రాబోయే కాలంలో ఏ రంగంలోనైనా ప్రత్యేక నైపుణ్యం ఉన్నవారికి స్థానం ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కొత్త సాంకేతికతలు, మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవడం ముఖ్యమని విద్యావేత్త మెండెం కిరణ్‌కుమార్ తెలిపారు. ఐటీ ఉద్యోగాలు పోవడమంటే.. అవకాశాలు పోవడం కాదని, అవి రూపాంతరం చెందుతున్నాయని గుర్తించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సేవా రంగంలో (సర్వీస్ సెక్టార్) ఉన్న అవకాశాలు సామాన్యమైనవి కావని.. సమాజ అవసరాలను గుర్తించి దానికి తగ్గట్లు నైపుణాన్ని పెంచుకుంటే ప్రతి రంగం ఒక బంగారు గని వంటిదేనని పేర్కొన్నారు.

**నాడు కోడింగ్.. నేడు నెక్ట్స్ జనరేషన్ కోర్సులు!** ఐటీ రంగంలో మనుగడ సాగించాలంటే ఇప్పుడు డిగ్రీ ఉంటే చాలదు. కేవలం జావా లేదా పైథాన్ నేర్చుకుంటే ఉద్యోగం వచ్చే రోజులు పోయాయి. ఇప్పుడు మార్కెట్ కోరుకుంటున్న సరికొత్త కోర్సుల్లో నైపుణ్యాలు తప్పనిసరి అయ్యాయి. ఇది గ్రహించిన యువత సంబంధిత కోర్సుల్లో ఆసక్తి చూపుతున్నారు.

**కృత్రిమ మేధ (ఏఐ), డేటా సైన్స్** సాఫ్ట్‌వేర్ రంగం లో ఉన్నా సరే ఏఐ నైపుణ్యం లేకపోతే మనుగడ కష్టమని తెలిపోయింది. సాధారణ ప్రోగ్రామింగ్ స్థానంలో ఏఐ అప్లికేషన్ల తయారీకి డిమాండ్ పెరిగింది. 2026చివరికి దేశానికి 10 లక్షల మంది ఏఐ నిపుణులు అవసరమని అంచనా.

**సెమీకండక్టర్ ఇంజినీరింగ్** భారత్ ఇప్పుడు గ్లోబల్ చిప్‌హబ్‌గా మారుతోంది. చిప్ తయారీ యూనిట్లు భారీగా వస్తుండటంతో ఈ రంగంలో నిపుణుల కొరత నెలకొంది. ఇందులో నైపుణ్యం ఉన్నవారికి లక్షల్లో జీతాలు లభిస్తున్నాయి.

**సైబర్ సెక్యూరిటీ అండ్ ఫోరెన్సిక్** డిజిటల్ లావాదేవీలు, నేరాలు పెరుగుతుండటంతో బ్యాంకింగ్, రక్షణ కవచంలా నిలిచే సైబర్ నిపుణులకు భారీ ప్యాకేజీలు ఆఫర్ చేస్తున్నాయి.

**పునరుత్పాదక ఇంధన కోర్సులు** పెట్రోల్ ఇంజన్ల కాలం పోతోంది. గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్ రంగాల్లో ఇంజనీర్లకు డిమాండ్ పెరిగింది. పర్యావరణ పరిరక్షణ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈవీ బ్యాటరీ మేనేజ్‌మెంట్, ఎలక్ట్రిక్ పవర్ ట్రెయిన్ ఇంజనీరింగ్‌కు డిమాండ్ పెరిగింది. సోలార్, విండ్ పవర్, ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) టెక్నాలజీ భవిష్యత్తును శాసించనున్నాయి.

**బయో- టెక్నాలజీ అండ్ హెల్త్‌కేర్ డేటా**

కోవిడ్ తర్వాత హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, బయో ఇన్ఫర్మేటిక్స్ కోర్సుల్లో చేరేవారి సంఖ్య 25శాతం పెరిగింది.

**మార్కెట్‌లో ఉపాధికి కొత్త మార్గాలెన్నో..**

ప్రస్తుతం సమాజంలో ప్రజలు విలాసానికి, ఆరోగ్యానికి, అందానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇదే ఇప్పుడు నిరుద్యోగులకు కల్పవృక్షంగా మారింది. ఐటీ కొలువు పోయినవారు, ఉద్యోగం దొరకనివారు ఇప్పుడు సర్వీస్ సెక్టార్‌లో రాణిస్తున్నారు.

**వెల్‌నెస్ అండ్ లైఫ్ స్టైల్** ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన స్పా, మసాజ్ సెంటర్లు ఇప్పుడు జిల్లా కేంద్రాలకు కూడా విస్తరించాయి. పనిఒత్తిడి, జీవనశైలి మార్పుల కారణంగా స్పా, యోగా, వెల్‌నెస్ థెరపీలకు డిమాండ్ పెరిగింది. శిక్షణ పొందిన థెరపిస్టులు నెలకు లక్షన్నరకు పైగా సంపాదిస్తున్నారు. కేవలం తలదువ్వడం, మేకప్ వేయడం కాదు.. ఇప్పుడు హెయిర్ డిజైనింగ్స్, స్పెషల్ మేకప్ వంటి కోర్సులకు విపరీతమైన డిమాండ్ ఉంది. పెళ్లిళ్ల సీజన్‌లో ఒక్కో మేకప్ ఆర్టిస్ట్ రోజుకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తున్నారు.

**ప్రభుత్వ చేయూత.. శిక్షణ వేదికలెన్నో** స్వయం ఉపాధి కోరుకునే వారి కోసం అనేక ప్రైవేటు, ప్రభుత్వ శిక్షణ సంస్థలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా అడ్వాన్స్‌డ్ కోర్సులను అందిస్తున్నారు. నేరుగా ఉపాధి కల్పించే 17 రకాల కోర్సులను ప్రభుత్వం అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలతో కలిసి సర్టిఫికేషన్ కోర్సులు నిర్వహిస్తున్నారు. నిరుద్యోగులకు ఉచితంగా బ్యూటీ, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. కోర్సెరా, ఉడెమీ వంటి సంస్థల ద్వారా గూగుల్ డేటా అనలిటిక్స్ వంటి షార్ట్ టర్మ్ కోర్సులపై యువత ఆసక్తి చూపుతున్నారు. అలాగే గ్రామీణ యువతకు బ్యూటీషియన్, టేలరింగ్, హ్యాండీక్రాఫ్టలో శిక్షణ ఇస్తున్నారు.

**ఐటీ సాఫ్ట్‌వేర్ నుంచి స్పా థెరఫీ వైపు..** హైదరాబాద్‌కు చెందిన ప్రణయ్ ఒక పెద్ద సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. లే-ఆఫ్‌లో ఉద్యోగం పోవడంతో కుంగిపోకుండా థాయ్‌లాండ్‌లో వెల్‌నెస్ థెరపీ కోర్సు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సొంతంగా స్పా నిర్వహిస్తూ నెలకు రూ.3లక్షలకుపైగా సంపాదిస్తున్నారు. 'ఐటీలో రేపు ఉద్యోగం ఉంటుందో లేదో తెలియదు.. కానీ ఇక్కడ నా నైపుణ్యం నా చేతుల్లోనే ఉంది. ఐటీలో ఉన్నప్పుడు లేని ప్రశాంతత, ఆదాయం ఇక్కడ ఉన్నాయని మరో పది మందికి ఉపాధి ఇస్తున్నా' అని గర్వంగా చెబుతున్నారు ప్రణయ్.

**కోడింగ్ వదిలి సైబర్ సెక్యూరిటీలోకి..** విశాఖపట్నానికి చెందిన మౌనిక సాధారణ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పనిచేసేవారు. ఐటీరంగం కుదేలవడంతో 'ఎథికల్ హ్యాకింగ్' కోర్స్ నేర్చుకున్నారు. ప్రస్తుతం ఒక ప్రముఖ బ్యాంక్‌లో సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్‌గా నెలకు రూ.1.50లక్షల వేతనంతో పనిచేస్తున్నారు.

**మేకప్ ఆర్టిస్ట్‌గా..** వరంగల్‌కు చెందిన లాస్య ఎంటెక్ చదివారు. సాఫ్ట్‌వేర్ రంగం సంక్షోభంలో ఉండటంతో తన ఆసక్తిని వృత్తిగా మార్చుకుని 'బైడల్ మేకప'లో శిక్షణ తీసుకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఆమె పాపులర్ మేకప్ ఆర్టిస్ట్. ఒక్కో పెళ్లి సీజన్‌లో ఆమె సంపాదన అక్షరాలా రూ.10లక్షలకు పైమాటేనట!

**క్లౌడ్ కిచెన్స్..** తక్కువ పెట్టుబడితో ఇంటి నుంచే ఆహారాన్ని తయారు చేసి ఆన్‌లైన్‌లో విక్రయించే సరికొత్త ఉపాధి క్లౌడ్ కిచెన్లతో ఏర్పడింది. ఎల్‌బీ నగర్‌కు చెందిన ఉమారాణి తన కుటుంబంతో సహా క్లౌడ్ కిచెన్ నిర్వహిస్తూ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కంటే కూడా మంచి ఆదాయం పొందుతున్నారు.

**డ్రోన్ టెక్నాలజీతో పొలాల్లోకి..** సూర్యాపేట జిల్లాకు చెందిన యువ ఇంజినీర్ నితీశ్‌రెడ్డి.. ఉద్యోగ వేట వదిలి 'అగ్రి డ్రోన్' ఆపరేటింగ్‌లో సర్టిఫికేషన్ చేశారు. ఇప్పుడు తన సొంత డ్రోన్‌తో చుట్టుపక్కల గ్రామాల్లో పురుగుమందుల పిచికారీ చేస్తూ నెలకు రూ.90వేలకు పైగానే నికర ఆదాయం పొందుతున్నారు.

**పెట్ గ్రూమింగ్.. సరికొత్త ట్రెండ్** జంతుప్రేమికులు పెరగడంతో శునకాలు, పిల్లులను సంరక్షించే 'పెట్ కేర్ సెంటర్లు', వాటికి అందం అద్దే 'పెట్ గ్రూమర్స్'కు కొత్త మార్కెట్ ఏర్పడింది. విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ 'పెట్ గ్రూమింగ్' (పెంపుడు జంతువుల అలంకరణ)' సెంటర్ తెరిచారు. ఈ వినూత్న వ్యాపారం ఇప్పుడు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

**సోలార్ టెక్నీషియన్స్** ప్రభుత్వాలు సౌర విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్న క్రమంలో సోలార్ ప్యానెళ్లు, వ్యవస్థల ఏర్పాటు, సర్వీసింగ్ చేసే టెక్నీషియన్లకు డిమాండ్ పెరిగింది. ఖమ్మంకి చెందిన శ్రీనివాసరావు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పోవడంతో ఈ రంగంలో స్కిల్స్ నేర్చుకున్నారు. ఇప్పుడు రూ.80 వేలకుపైగా సంపాదిస్తున్నారు.

**ఈవెంట్స్‌లో కింగ్..** పుట్టినరోజు పార్టీల నుంచి కార్పొరేట్ ఈవెంట్ల వరకు ప్రతిదీ ఇప్పుడు ఈవెంట్ మేనేజర్ల చేతుల్లోనే ఉంది. సృజనాత్మకత ఉంటే చాలు.. పెట్టుబడి తక్కువ లాభం ఎక్కువగా ఉంటుంది. విజయవాడకు చెందిన కిరణ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి 'ఈవెంట్ మేనేజ్‌మెంట్' ప్రారంభించారు. ఇప్పుడు 20 మందికిపైగా ఉపాధి కల్పిస్తున్నారు.

# ఫ్యూచర్‌సిటీలో త్వరలో శంకుస్థాపనలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'ఫ్యూచర్‌సిటీ' అభివృద్ధికి సంబంధించి కీలక అడుగు పడింది. త్వరలో అక్కడ పలు ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు కంపెనీల భవనాలకు శంకుస్థాపనలు జరగనున్నాయి. కొన్ని భవనాల ప్రారంభోత్సవం కూడా జరగనుంది. ఈ నెల మూడోవారంలో సీఎం రేవంత్‌రెడ్డి పలు భవనాలకు భూమిపూజ, శంకుస్థాపన చేయడంతోపాటు కొన్ని భవనాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. వాస్తవానికి రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న కొన్ని భవనాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలని నిర్ణయించారు. అయితే ఆ షెడ్యూల్‌లో మార్పులు జరగడంతో ఈ నెల మూడోవారం, నాలుగో వారంలోనే ఆ కార్యక్రమాలను పూర్తిచేయాలని తాజాగా నిర్ణయించినట్టు తెలిసింది. ముందుగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇక 25 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) ప్రాంగణం భవనానికి, పదెకరాల్లో ఏర్పా టు చేయబోయే సింగరేణి ప్రధాన కార్యాలయ భవనానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్టు సమాచారం. వీటితోపాటు డాక్టర్ రెడ్డీస్, భారత్ బయోటెక్, హెటిరో, ఎంఎసఎన్, అరబిందో వంటి ఫార్మా కంపెనీలకు చెందిన పర్యావరణ హితంగా నడిచే పరిశోధనా కేంద్రాలు, ప్యాకేజింగ్ యూనిట్లకు కూడా శంకుస్థాపన చేయనున్నట్టు తెలిసింది.

**పర్యావరణ పరిరక్షణకు జాగ్రత్తలు..** దేశంలోనే మొదటి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపొందుతున్న ఈ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పునరుత్పాదక ఇంధనం, పర్యావరణ అనుకూల రవాణా, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. టెక్నాలజీలో రోజురోజుకూ కీలకంగా మారుతున్న డేటా సెంటర్ల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ప్రముఖ కంపెనీల డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది. దీంతో పలు కంపెనీలు తమ డేటా సెంటర్లను రాష్ట్రంలో నెలకొల్పుతుండగా, మరికొన్ని ముందుకువచ్చాయి. ఈ నేపథ్యంలోనే అమెజాన్, కంట్రోల్ ఎస్, హైపర్వాల్ట్ కంపెనీల డేటా సెంటర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో శంకుస్థాపన చేస్తారని సంబంధిత అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇక యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఎస్యూ) శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనసాగించి.. రాబోయే కొద్ది నెలల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. దీంతో పనుల్లో వేగం పుంజుకుంది. త్వరలోనే దానిని పూర్తిచేసి, ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని పలు సంస్థలను కూడా ఫ్యూచర్‌సిటీ వైపే తరలించనున్నారు. ఇందులో భాగంగా తొలుత తోలు పరిశ్రమల అభివృద్ధికి, తోలు ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడం, ఆ రంగంలోని వారికి ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం దాదాపు 50 ఎకరాల్లో ఒక విశ్వవిద్యాలయాన్ని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్నారు. అందుకు అవసరమైన భవనం, డిజైనింగ్ వ్యవహారాలు వేగంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. అలాగే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్)కు సైతం 50ఎకరాల్లో అధునాతన భవనాన్ని నిర్మించనున్నారు. యువతకు పలు రంగాల్లో నైపుణ్యం కల్పించేందుకు అక్కడ ప్రత్యేకఏర్పాట్లు చేయనున్నారు. వీటితోపాటు ఫ్యూచర్‌సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనపైనా చర్యలు తీసుకోనున్నారు. ఫ్యూచర్‌సిటీని పలు జోన్లుగా విభజించి అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో.. జోన్లను అనుసంధానం చేసేలా ప్రధాన రోడ్లు, నీటి సరఫరా తదితర సదుపాయాలకు సంబరొధించిన మొదటి దశ పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వంపైనే భారం!

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవటంతో.. ఇప్పుడు అందరి దృ ష్టి రెండో దశ ప్రాజెక్టుపై పడింది. ఎల్అండ్‌టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లో 100 శాతం వాటాలను విక్రయించినట్లు ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఇటీవల ప్రకటించారు. దీంతో ప్రతిపాదిత రెండో దశ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగి పోయాయి. ఇప్పుడు రెండో దశ డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)ను కేంద్రం ఎంత త్వరగా ఆమోదిస్తే అంత త్వరగా పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోంది. మొదటి దశకు అనుసంధానంగా రెండో దశలో మొత్తం 8 కారిడార్లతో కొత్తగా 162.5 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిని పార్ట్-ఏ, పార్ట్-బీగా విభజించారు. ఇందులో కారిడార్-4 కింద నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.8 కిలోమీటర్లు, కారిడార్-9 కింద శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి భారత్ ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కిలోమీటర్ల కారిడార్లు అతిపెద్దవి. నాగోల్ నుంచి ఫ్యూచర్‌సిటీకి ఒకే రైలులో నేరుగా 76.4 కిలోమీటర్లు ప్రయాణించేలా దీనిని డిజైన్ చేశారు.

**కేంద్రం సహకారం కీలకం** మెట్రో మొదటి దశ ఎల్అండటీ చేతిలో ఉండటం, రెండో దశను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని నిర్ణయించటంతో రెండింటి మధ్య సమన్వయం, నిర్వహణలో తేడా ఉంటుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రెండో దశ డీపీఆర్‌లకు ఇప్పటివరకు ఆమోదం తెలపలేదు. తాజాగా మొదటి దశను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవటంతో అందరి దృష్టి కేంద్రం వైపు మళ్లింది. డీపీఆర్‌లకు అనుమతి ఇవ్వడంతోపాటు తన వాటా నిధుల విడుదల, బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలకు సావరిన్ గ్యారంటీ ఇచ్చి కేంద్రం సహకారం అందించాల్సి ఉంది. రెండో దశలో పార్ట్-ఏలోని 5 కారిడార్ల (76.4 కిలోమీటరు) నిర్మాణానికి రూ.24,269 కోట్లు, పార్ట్-బీలోని 3 కారిడార్ల (86.1 కిలోమీటర్లు)కు రూ.19,579 కోట్లు కలిపి మొత్తం రూ.43,848 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టును 50:50 జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో నిర్ణయించాయి. ఇందులో 18 శాతం నిధులను కేంద్రం తన వాటా కింద అందించాల్సి ఉంది. మొత్తం వ్యయంలో 48 శాతం రుణంగా జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా), ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)ల నుంచి తీసుకోవాలని నిర్ణయించారు. ఈ రుణాలకు కేంద్రం సావరిన్ గ్యారంటీ (పూచీకత్తు) ఇవ్వాలి. ఈ పనులు ఎంత త్వరగా పూర్తియితే రెండో దశ అంత వేగంగా మొదలయ్యే అవకాశం ఉంటుంది. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన కారిడార్లకు అనుమతి ఇవ్వాలని గత సెప్టెంబర్, నవంబర్ నెలల్లో కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. అనుమతి ఇవ్వటంలో కేంద్రం ఆలస్యం చేస్తే ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. కిలోమీటరుకు రూ.269.83 కోట్లు ఖర్చు అవుతందని ప్రస్తుతం అంచనా వేశారు. డీపీఆర్ ఆమోదంలో జాప్యం జరిగితే అది రూ.300 కోట్లు దాటే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# ఈసారి సులువుగా నీట్..!

జీవశాస్త్రంలో అన్నీ తేలిగ్గానే ఇచ్చినట్లు విద్యార్థులు చెప్పారు. బయాలజీలో 360 మార్కులకుగాను ఈసారి మెజార్టీ విద్యార్థులు 350 వరకు మార్కులు సాధించే అవకాశం ఉంటుందని నిపుణులు వెల్లడించారు. మొత్తమ్మీద పేపర్ నిడివి ఎక్కువ, ట్రికీ కాలిక్యులేషన్స్ కారణంగా కటాఫ్ పది నుంచి పదిహేను మార్కులు పెరగవచ్చని హైదరాబాద్‌లోని ఎక్స్‌లెన్సియాకు చెందిన పవన్ కుమార్ వెల్లడించారు.

**జనరల్‌లో 460-480 స్కోర్ చేస్తే సీటు గ్యారంటీ!** తెలంగాణలో 8,500 వరకు ఎంబీబీఎస్ సీట్లున్నాయి. కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే జనరల్ కేటగిరి విద్యార్థులు ఈసారి కనీసం 460-480 మార్కులకు పైగా స్కోర్ చేయాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనరల్ కేటగిరిలో 405 స్కోర్ చేసిన వారికి తెలంగాణలో కన్వీనర్ కోటాలో సీటు దక్కింది. రిజర్వేషన్ కోటా400 పైచిలుకు మార్కులు వచ్చిన వారికి ఏ కేటగిరిలో సీటు వచ్చింది. ఈ ఏడాది ప్రశ్నపత్రం సులువుగా ఉండడంతో విద్యార్థులకు వచ్చే మార్కులు భారీగా పెరిగే అవకాశముంది. గత ఏడాది జనరల్ కేటగిరిలో నీట్ కటాఫ్ మార్కులు 144 ఉండగా, ఈసారి అది 150-160 మధ్యలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

**నెలాఖరుకు కీ, జూన్‌లో ఫలితాలు** నీట్-2026 ఫలితాలు జూన్ రెండో వారంలో వెల్లడయ్యే అవకాశం ఉందని ఎన్టీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెలఖారులోగా కీ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 820కి పైగా ఉన్న వైద్య కళాశాలలో 1.29 లక్షల ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 22.79 లక్షల మందికిపైగా నీట్-2026 పరీక్షకు హాజరైనట్లు తెలుస్తోంది. దీంతో ఒక్కో సీటుకు సగటున 1,718 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణలోని 35 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 4,390 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ప్రైవేటులోనూ కలిపితే ఆ సంఖ్య 8,500 వరకు ఉంది.

**460 స్కోర్ చేస్తే కన్వీనర్ కోటా సీటు** ఈసారి పేపర్ చాలా తేలిగ్గా రావడంతో విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించవచ్చు. 685 మార్కులు స్కోర్ చేస్తే ఆలిండియా స్థాయిలో వెయ్యిలోపు ర్యాంకు వచ్చే అవకాశం ఉంటుంది. తెలంగాణలో 460-480 మార్కులు సాధించే జనరల్ కేటగిరి విద్యార్థులకు కన్వీనర్ కోటాలో సీటు వస్తుంది. అదే ఏపీలో అయితే 570 వరకు స్కోర్ చేయాల్సి ఉంటుంది.

# కరీంనగర్ లో దొంగల బీభత్సం...

కరీంనగర్‌లోని పీఎంజే జువెలర్స్‌లో జరిగిన కాల్పుల ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన కొన్ని నిమిషాల ముందే తాను అదే ప్రాంతంలో ఉన్నానని, తన కార్యాలయానికి సమీపంలోనే ఈ ఘటన జరగడం బాధాకరమని ఆయన అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని కరీంనగర్ ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, ఐదుగురు సాయుధ దుండగులు కస్టమర్ల రూపంలో జువెలరీ షాపులోకి ప్రవేశించారు. బంగారు ఆభరణాలు చూపించమని కోరారు. సిబ్బంది నగలు బయటికి తీయగానే, తుపాకులతో బెదిరించి దోపిడీకి యత్నించారు. సిబ్బంది ప్రతిఘటించడంతో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో సేల్స్ మేనేజర్‌తో పాటు ఇతర ఉద్యోగులు గాయపడ్డారు. గాయపడిన సిబ్బందిని, పోలీసు అధికారులను కలిసి వివరాలు తెలుసుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదని, మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ పోలీసులు తక్షణమే స్పందించారని, పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారని వివరించారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను పోలీసులు త్వరలోనే పట్టుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్... 700 మందికి పైగా దొరికారు!

హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. రెండు కమిషనరేట్లలో కలిపి మొత్తం 728 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మే 1, 2 తేదీల్లో నిర్వహించిన తనిఖీల్లో 445 మందిని పట్టుకున్నారు. వీరిలో 371 మంది ద్విచక్ర వాహనదారులు, 26 మంది త్రీవీలర్ వాహనదారులు, 48 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు.

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్-టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు.

# మస్కట్ లో మహిళ వేదనకు స్పందించిన పవన్ కల్యాణ్

అంటూ రోదిస్తూ ఆమె సోషల్ మీడియా ద్వారా పంపిన వీడియో ఉప ముఖ్యమంత్రిని కదిలించింది. తనకు తిండి, నీళ్లు కూడా పెట్టకుండా కొడుతున్నారని, ప్రాణాలు పోయేలా ఉన్నాయని ఆమె తన ఆవేదనను వెలిబుచ్చారు. ఈ వీడియో చూసి చలించిన పవన్ కల్యాణ్, షెహనాజ్‌ను వెంటనే స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. అధికారులు వెంటనే షెహనాజ్ భర్త ద్వారా ఒమన్‌లోని ఏజెంట్‌తో మాట్లాడారు. అదే సమయంలో, మస్కట్‌లోని భారత దౌత్య కార్యాలయాన్ని, భారత విదేశాంగ శాఖ అధికారులను సంప్రదించి, ఆమెను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. షెహనాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి రప్పించే ఈ ప్రక్రియను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## అమరావతి చంద్రబాబుకు బంగారు బాతు:

వైసీపీని 'గొడ్డలి పార్టీ' అని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ తీవ్రంగా స్పందించింది. చంద్రబాబే ఒక గడ్డపారలా మారి ప్రభుత్వ ఖజానాను, ప్రజా సంక్షేమాన్ని తవ్వి తీస్తున్నారని వైసీపీ ఎదురుదాడికి దిగింది. ఆదివారం నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, టీడీపీ నేతలు వైసీపీని హత్యారాజకీయాలు చేసే గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తున్నారని, కానీ వాస్తవానికి చంద్రబాబే ఒక గడ్డపారకు చిహ్నమని కాకాణి విమర్శించారు. అమరావతి ప్రాజెక్టు చంద్రబాబుకు, ఆయన బృందానికి ఒక బంగారు బాతుగా మారిందని ఆరోపించారు. ఒకవైపు పెంచిన కాంట్రాక్టుల ద్వారా ప్రజాధనాన్ని దోచుకుంటూ, మరోవైపు విద్య, వైద్యం, రైతులు, మహిళలు, యువతను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో చదరపు అడుగు నిర్మాణానికి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 20,489 చెల్లిస్తున్నారని, సాధారణంగా దీనికి రూ. 4,500 మాత్రమే ఖర్చవుతుందని కాకాణి అన్నారు. తెలంగాణ సచివాలయం, పార్లమెంట్ భవనం నిర్మాణ ఖర్చులు కూడా ఇంతకంటే చాలా తక్కువని గుర్తుచేశారు.

# డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ ప్రోగ్రాం





## -వ్యవసాయ విస్తరణ సంస్కరణలపై విశదీకరణ

**నంద్యాల ప్రతినిధి. మే 03 . (నంది పత్రిక ):**నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం లో డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ ప్రోగ్రాం 12వ తరగతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సమితి ఆధ్వర్యంలో కర్నూలు మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి ఫెసిలిటేటర్‌గా ఎన్. రామరాజు వ్యవహరించారు. ముఖ్య వక్తగా ఆర్. భార్గవి , అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరై, “వ్యవసాయ విస్తరణ సంస్కరణలు అంశంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఆమె ప్రసంగంలో వ్యవసాయ విస్తరణ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఆధునిక సాంకేతికతల ప్రాముఖ్యత, రైతులకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన సేవలను అందించడంలో విస్తరణ సంస్కరణల పాత్రను వివరించారు. ముఖ్యంగా అగ్రికల్చరల్ టెక్నాలజీ మనాజ్మేట్ ఏజెన్సీ ద్వారా అమలు అవుతున్న కార్యక్రమాలు, రైతు సమూహాల బలోపేతం, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, రైతు సలహా సేవల మెరుగుదల వంటి అంశాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రాధాన్యతను వివరించి, వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్ల పాత్రను స్పష్టంగా తెలియజేశారు. రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్లు మరియు సాంకేతిక సలహాలు అందించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచవచ్చని ఆమె సూచించారు.

ఈ సందర్భంగా రైతులు, శాస్త్రవేత్తలు మరియు విస్తరణ సిబ్బంది మధ్య సమన్వయం బలోపేతం చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. డిజిటల్ వ్యవసాయ సేవలు, మొబైల్ ఆధారిత సలహా వ్యవస్థలు, ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్ల ప్రాముఖ్యతను కూడా వివరించారు.

ఈ తరగతిలో పాల్గొన్న దేసి శిక్షణార్థులు చురుకుగా పాల్గొని, వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా వ్యవసాయ విస్తరణలో జరుగుతున్న సంస్కరణలపై వారికి సమగ్ర అవగాహన లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో ఫెసిలిటేటర్ ఎన్. రామరాజు మరియు సంబంధిత అధికారులు కీలక పాత్ర పోషించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు రైతులకు నాణ్యమైన సేవలు అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఆనలుగురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు.



**బేతంచెర్ల మే 3 (నందిపత్రిక )** బేతంచెర్ల మండలము ఆర్ ఎస్.రంగాపురం గ్రామంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. గ్రామ పరిసర ప్రాంతంలో నివసిస్తున్న వృద్ధుడు వంకా రమేష్ (66సం.లు) అనాధ మృతదేహం కనిపించగా, ఎవరూ ముందుకు రాకపోవడంతో,ఆ నలుగురు“ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు“ ముందుకొచ్చి, అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారిలో, గ్రామానికి చెందిన వన్నూర్ భాష,ఈడిగ శివయ్య,మధు సుధాకర్, చెన్నయ్య,ముఖ్యపాత్ర పోషించారు. మృతదేహాన్ని శుభ్రపరచి, సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి, మానవత్వాన్ని చాటిచెప్పారు. గ్రామస్థులు వారి సేవాభావాన్ని కొనియాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. ఎవరూ లేని అనాధలకు కూడా గౌరవప్రదమైన చివరి వీడ్కోలు అందించడం మనందరి బాధ్యత అని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.

## క్రీడా స్ఫూర్తి తో ఆటలు ఆడాలి

### గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

### - వైసిపి యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి.



**బేతంచెర్ల మే 3, ( నందిపత్రిక )** గెలుపోటములను సమానంగా స్వీకరించి, క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు వైసిపి యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. డోన్ మాజీ ఎమ్మెల్యే బీపీ. శేషారెడ్డి 141 వ జయంతి సందర్భంగా ఓపెన్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి హై స్కూల్ లో నిర్వహించారు. ఈ పోటీలను బుగ్గన అర్జున్ రెడ్డి ప్రారంభించి,క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలోబేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీం, జీశ్రీఎఱ మానుకొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు డక్కి శేఖర్, ఖాజా, పిక్కిలి మనోహర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల మే 3 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామములో ఆదివారం జరిగిన యామసాని వారి వివాహ వేడుకలకు డోన్ నియోజకవర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూ వరులకు అక్షింతలు వేసి ఆశీర్వాదించారు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, బండికారి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మ హత్య.



**బేతంచెర్ల మే3 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామానికి చెందిన అరిగెల శిరీష (37) అనే మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరిశీలించి మృతిగా నిర్ధారించారు. అనారోగ్యం మరియు కుటుంబ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఈ దుస్థితికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 67వ వ్యవస్థాపక దినోత్సవం

### యువత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 67 వ ఆవిర్భావ దినోత్సవంని కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నగర కార్యదర్శి బిషన్న అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో యువత పోషించిన పాత్రను గుర్తు చేస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ థాపర్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగస్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. ప్రస్తుతం దేశం మరియు రాష్ట్రంలో యువత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వంగా మారిందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ విధానాలు ప్రైవేటీకరణ, ఒప్పంద ఉద్యోగాలపై ఆధారపడుతూ యువత భవిష్యత్తును అస్థిరతలోకి నెట్టుతున్నాయని అన్నారు. విద్యా రంగంలో పెరుగుతున్న ఖర్చులు సాధారణ కుటుంబాలపై భారంగా మారి ఉన్నత విద్య అందకుండా చేస్తున్నాయని, వైద్య రంగంలో ప్రైవేటీకరణ ప్రజలకు నాణ్యమైన సేవలను దూరం చేస్తున్నదని తెలిపారు. చదువు పూర్తి చేసిన యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక నిరాశ, అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. యువతకు గౌరవప్రదమైన ఉద్యోగాలు కల్పించడం, నిరుద్యోగ భృతి అమలు చేయడం, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని డిమాండ్ చేస్తూ ఈ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలవుతా ఉన్న ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఉద్యోగ ఉపాధి లక్ష్యంగా ఏఐవైఎఫ్ భవిష్యత్తు ఉద్యమాలు ఉంటాయని ఈ ఉద్యమంలో యువకులంతా కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ ఐ టి టి యు సి నగర అధ్యక్షులు జి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్,ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు చంటి, అఖిల్, రాజశేఖర్, వీరయ్య, రవి, నరేష్, కాసిం, తదితరులు పాల్గొన్నారు




## కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమిద్దాం

### ఐ ఎఫ్ టి యు పిలుపు




**నంద్యాల ప్రతినిధి. మే 03 . (నంది పత్రిక ):**140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాల సందర్భంగా ఆదివారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జండా ఆష్కరణ జరిగింది నంద్యాల మడలం పోలూరు గ్రామంలో ఐ ఎఫ్ టి యుజల్లా సహాయ కార్యదర్శి శ్రీ ఎం శంకర్ పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలం పోరాటాలు చేసి ఉంచుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరిట నాలుగు లేబర్ కోర్స్ ని అమలు చేస్తూ కార్మికులను పరిశ్రమల యజమానులకు కట్టు బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రభుత్వం వడా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడుతూ ప్రకృతి వనరులను ప్రభుత్వ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పచెప్పు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని విధానా న్ని అమలు చేయాలని కనీస వేతనం 30 వేల రూపాయలు అమలు చేయాలని భవన మరియు ఇతర నిర్మాణ సంఘ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని పెట్రోల్ డీజిల్ మరియు వంటగ్యాస్ ధరలను నియంత్రించాలని నిత్యావసర సరోకుల ధరలను నియంత్రించాలని అలాగే రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణకై మేడే పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప ప్రగతిశీల ప్రయాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఏ రాంబాబు ఐ ఎఫ్ టి యు నంద్యాల డివిజన్ కార్యదర్శి డి ఫరూక్ ఏ ఐ ఏఎంఎస్ నాయకులు అల్లా బకాష్ సోమన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అబ్దుల్లా హుస్సేన్ భాష మోహన్ యా కోబు వెంకటేశ్వర్లు సుబ్బడు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా కార్యక్రమానికి హాజరైన బుగ్గన అర్జున్ రెడ్డి.



**బేతంచెర్ల మే 3 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీ వాసులైన వైసిపి నాయకులు తలారి రామనాయుడు తమ్ముడు, “కీ“శే“.లోడింగ్ రామాంజనేయులు కుమారుడు రవీంద్ర నాయుడు తో బేతంచెర్ల పట్టణం సంజీవ నగర్ కాలనీకి చెందిన నక్క రవి & రామలక్ష్మి దంపతుల కుమార్తె ‘లత‘. వీరి వివాహం బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీ లోని బిఎస్.మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినది. ఈ వివాహానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. బుగ్గన అర్జున్ రెడ్డి తోపాటు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల సీనియర్ వైసిపి నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్.లక్ష్మిరెడ్డి, వైసిపి నాయకులు గూని నాగరాజు, గౌరుమానుకొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,సంజీవ నగర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## కిలో వెండి నాగ పడగ విరాళం





**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 3:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయానికి భారీ స్థాయిలో భక్తులు విరాళాన్ని అందజేశారు. నంద్యాల జిల్లా మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన కీర్తిశేషులు మలికిరెడ్డి వెంకట శివారెడ్డి జ్ఞాపకార్థం, వారి సతీమణి శివ భాస్కరమ్మతోపాటు వారి కుమారులు కోడళ్లు మలికిరెడ్డి గోపాల్ రెడ్డి,లక్ష్మీదేవి, మలికిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉషా లక్ష్మి, ఆదివారం ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. కిలో 211 గ్రాముల వెండి నాగ పడగను స్వామివారికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా నాగ పడగను లింగేశ్వరుడికి అలంకరించారు. నాగ పడగలంకరణతో లింగేశ్వరుడు ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలను చేపట్టారు. విరాళం ఇచ్చిన భక్తులందరికీ ఆలయం తరుపున తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు అర్చకులు సురేష్ పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 03 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437లి**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**ఇంచార్జి డిఆర్ఓ వెంకటపతి**

వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ , మే3నంది పత్రిక ఈ నెల 04 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని ఇంచార్జి డి ఆర్ ఓ వెంకట పతి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 04 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ )" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారులి **డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు**



నంద్యాల బ్యూరో, మే 03(నంది పత్రిక):– జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాములపాడులో ఆపరేషన్ వజ్రప్రహార్

**సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ లకు జరిమాన...**

**అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం....**

**ప్రజల భద్రతకు భరోసా**

**కల్పించేందుకే కార్డెన్ అండ్ సెర్చ్....**



పాములపాడు/నంద్యాల క్రైం, మే03(నంది పత్రిక):– నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనలతో పాములపాడు సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ ఆధ్వర్యంలో ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా పెంచికలపల్లి గ్రామం నందు నేటి తెల్లవారుజామున నేర నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాసో (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్) ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెంచికలపల్లి గ్రామంలో రౌడీ షీటర్లు మరియు అనుమానితులు, నేర చరిత్ర గల వారి నివాసాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సోదాలలో అక్రమ మద్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని మోటర్ సైకిళ్లకు జరిమాన విధించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రజల భద్రత కోసం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ ఆపరేషన్లు చేపట్టడం జరిగింది. అనంతరం సమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పోలీస్ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది.

# రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి...**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు....**



నంద్యాల క్రైం, మే03(నంది పత్రిక):– నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# బేతంచర్ల లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**విద్యా, వైద్యం, ఉపాధి, హక్కుల కోసం నిరంతర పోరాటాలు.**

బేతంచెర్ల మే 3 ( నందిపత్రిక ). బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయ ఆవరణంలో, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు భార్గవ్.యన్న హాజరై ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో యువజనుల హక్కులకోసం పోరాడి, అసువులు బాసిన అమరవీరుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యువతకు విద్య,వైద్యం,ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, దేశం కోసం ప్రాణ తర్పణం చేసిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్, చంద్రశేఖర్ఆజాద్,అల్లూరి సీతారామరాజు ఆశయ సాధన స్ఫూర్తితో 1959 మే 3వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించి, నాటి నుండి నేటి వరకు యువజన, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సమరశీల ఉద్యమాలను నిర్వహించిదని, 18 సంవత్సరాలు వచ్చిన యువతీ యువకులు అందరికీ ఓటు హక్కు కల్పించడం కోసం పోరాటం నిర్వహించి ఏఐవైఎఫ్ విజయం సాధించిందన్నారు. దేశంలో ఎంతో నైపుణ్యం కలిగిన యువతీ యువకులు ఉన్నప్పటికీ వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, దేశ అభివృద్ధికి, ఉత్పత్తి రంగంలో యువతను జోక్యం చేసుకోకుండా, పాలకులు అడుగడుగున యువతకు ఆటంకం కలిగించడమే, నేడు భారతదేశం ఉన్న దుస్థితికి కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో వైద్య రంగాన్ని జాతీయం చేయాలని,ప్రజలకు వైద్యం ఉచితంగా అందించాలని, ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలు నిర్వహించిందని అన్నారు, దేశ ప్రజలందరూ తమ రక్త మాంసాలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను, బిజెపి ప్రభుత్వం కారుచౌకగా అమ్మడంతో, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నవి కూడా ఊడిపోవడంతో,దేశంలోని యువత పెద్ద ఎత్తున నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిసంవత్సరం డిఎస్సి నిర్వహించి, అన్ని రకాల శాఖలలో ఖాళీలను పూర్తి చేయాలన్నారు.ఏఐవైఎఫ్ లక్ష్యాల సాధన కోసం నేటి యువత భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి,ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్,అస్లామ్,రాముడు ఇద్రుస్, షెక్షావలి, సుబ్బయ్య, వంశీ, శ్రీను, ఆయన్ పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామికి వెండి గిన్నెలు బహూకరణ



బేతంచెర్ల మే 3 (నందిపత్రిక ) బేతంచెర్ల పట్టణంలోని గౌరీపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి కమలాపురం వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వరమ్మ దంపతులు 21 తులాల వెండి గిన్నెలు ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ చైర్మన్ మ రియు అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నగరపాలక పిజిఆర్‌యస్ నిర్వహణ వేళ మార్పు

**ఉదయం 9:30 గంటల నుంచే నిర్వహణ**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



కర్నూలు నంది పత్రిక బ్యూరో..... కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పిజిఆర్‌యస్) కార్యక్రమ నిర్వహణ వేళలు మార్చినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇకపై ఈ కార్యక్రమం ఉదయం 09:30 గంటలకే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని చెప్పారు.కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు.ప్రతి ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు



**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**జూలై వరకు సరిపడేంత 3.64 టీఎంసీల నీటి నిల్వ**

**ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి**

కర్నూలు నంది పత్రిక బ్యూరో.... కర్నూలు నగరంలో ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఆదివారం ఆయన సుంకేసుల జలాశయం, మునగాలపాడు నీటి శుద్ధి కేంద్రం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. జలవనుల శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, నీటి సరఫరాను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. నీటి శుద్ధి కేంద్రాల్లో నీటి శుద్ధి ప్రక్రియ నిర్విరామంగా కొనసాగాల్సి ఉన్నందున మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం పనికిరాదని సూచించారు. శుద్ధి కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడేలా చూడాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శనలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా మూడు వేర్వేరు ప్రాజెక్టుల్లో మొత్తం 3.64 టీఎంసీల నీటిని నిల్వ చేసినట్లు వెల్లడించారు. 0.16 టీఎంసీల నీటితో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిండుగా ఉందని, సుంకేసుల జలాశయంలో 1.2 టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుండి 2.28 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కాబట్టి జూలై నెలాఖరు వరకు సరిపడా నీరు అందుబాటులో ఉంటుందని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వెలుగోడు. మే 03 . (నంది పత్రిక ): వెలుగోడు లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగ వాసవి క్లబ్ వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి చెందిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,స్త్రీ ప్రసూతి మరియు సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ నెరవాటి అరుణకుమారి , అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ కుసుమ కుమారి , డాక్టర్ సుధాకర్ తదితరులు ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మంది కి పైగ వైద్య సేవ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా వ్యాప్తంగా సజావుగా నీట్ పరీక్ష నిర్వహణ





## జిల్లాలో 16 కేంద్రాలు, 97.54 శాతం విద్యార్థులు హాజరు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లా వ్యాప్తంగా నీట్ పరీక్షలు నిర్వహణ సజావుగా జరిగాయని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.ఆదివారం కర్నూలు నగరంలో నిర్వహించిన పరీక్ష కేంద్రాలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్ స్వయంగా పరిశీలించారు. న్యూ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ (మైనార్టీస్), ఉర్దూ పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల, కె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాల, ఇందిరా గాంధీ మెమోరియల్ స్కూల్, రాయలసీమ యూనివర్సిటీ,పి.యం శ్రీ కేంద్రీయ విద్యాలయ, గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్, కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణపై సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఇంచార్జి ) మాట్లాడుతూ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4,928 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, అందులో 4,807 మంది పరీక్షకు హాజరయ్యారని, 121 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. ఈ మేరకు జిల్లాలో 97.54 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ పూర్తిగా సజావుగా, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ జరిగాయని, పరీక్ష నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. అన్ని కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలులో ఉన్నాయని, బయోమెట్రిక్ నమోదు, హాల్ టికెట్ తనిఖీలు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి విధానాలు సమర్థవంతంగా నిర్వహణ జరిగాయని తెలిపారు. అదేవిధంగా, పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, వైద్య సహాయం, నిరంతర విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించామని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షలు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం పరీక్షా ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన అభినందించారు.





# మే 4వ తేదీన ( సోమవారం) ఉదయం 9-30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

## అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక - అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**ఈ నెల 4వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# కణిక ఈ వారం జన్మనిచ్చిన తల్లి కి ఓ లేఖ విజేతలు




**హైదరాబాద్, మే 3** కణిక సాహిత్యం సామాజిక సేవ-విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమాదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితల పోటీలో నిర్వాహకులు సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈ వారం మగువా.. ఓ మగువా! "జన్మనిచ్చిన తల్లికి ఓలేఖ" అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలో ప్రథమ స్థానంలో చంద్రకళ దీకొండ, ద్వితీయ స్థానంలో లక్ష్మీ పద్మజ దుగ్గరాజు, తృతీయ స్థానంలో కానుకొలను వెంకట సుబ్రహ్మణ్య రావు, వలిపే రామ్ చేతన్,ఈవారం విజేతలుగా నిలిచారని ప్రముఖ రచయిత్రి మోటివేషన్ స్పీకర్, రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి బాధ్యతని అన్నారు. మా సంస్థ నుండి విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, సేవలందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య నీలిమ, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై ధరల భారాలు మోపుతూ-కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న

# మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు

## -సీపీయం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్

**డోన్. మే 03 . (నంది పత్రిక ):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరను అమాంతంగా 993 రూపాయలు పెంచి జనం మాడు పగలగొట్టిందని సీపీయం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నక్కిశ్రీకాంత్, మాణిక్యం శెట్టి, నాగ మద్దయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ అమాంతంగా తరలి పెంచుతూ పేదలపై గుడిబండ మోపుతున్నారు.ఫిబ్రవరి తరువాత మార్చి ఒకటిన రూ.144, ఏప్రిల్ 1న 200 రూపాయలు పెంచిన సర్కారు ఇప్పుడు మే ఒకటిన ఒకేసారి 993 రూపాయలు పెంచడం అమానుషం. వాణిజ్య సిలిండర్ ధర 3,071 కి పెరిగింది. 48% పెంపు అత్యంత దారుణమైనది అని వారన్నారు. ఈ పెంపుదల వాణిజ్య సిలిండర్ మీదలే మనకేం పరవాలేదు అని ఈ దేశంలో ఏ ఒక్క పౌరుడు అనుకున్నా పప్పులో కాలేసినట్టే! ఈరోజు వాణిజ్య సిలిండర్ ధర పెంచిన ప్రభుత్వం రేపు గృహ వినియోగదారులకు వంట గ్యాస్ ధరను అలాగే పిఎన్జి ధరను కూడా పెంచవచ్చు. అంతకుమించి పెట్రోల్, డీజిల్, సిఎన్జి ధరలను మరింతగా పెంచే ప్రమాదం ఉంది. పర్యవసానంగా ప్రయాణాల మొదలు సరుకు రవాణా కూడా భారమవుతుంది. నిత్యావసర సరుకులన్నిటి ధరలు పెరగక తప్పదు. వెరసి నెలకు ఒక్కో కుటుంబానికి వేల రూపాయల అదనపు భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దుర్నిర్ణయాల మూలంగా ప్రజాజీవనం అతలాకుతలం అవుతుందన్ని వారు ఆవేదన వ్యక్తంచేశారు.వాణిజ్య సిలిండర్ ధర పెంపు కొన్ని పారిశ్రామికోత్పత్తుల ధరలు పెరగడానికి దారితీస్తుంది. అంతకుమించి రోడ్డు పక్కన పెట్టుకునే తోపుడు బండ్లు మొదలుకొని బహుళ అంతస్తుల రెస్టారెంట్ల లోనూ తినుబండారాల ధరలు పెరగక తప్పదు. అది రోజువారి కూలి చేసుకునే అసంఘటిత కార్మికులు, చిరుద్యోగాలు చేసుకునే బ్యాచిలర్లు కొంతమంది విద్యార్థులకు పెను భారం అవుతుంది అన్నారు. దేశంలో మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఎటువంటి ధరలు పెంచబోమని ప్రతిరోజు అనేక సందర్భాలలో ఉదర గొట్టిన ప్రధాని నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు మాయమాటలు చెప్పిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల్లో అయిపోయిన తర్వాత ప్రజలపై బారాలు మోపే విధంగా చిన్నపాటి చిరు వ్యాపారులు రోడ్డున పడే దుస్థితి తీసుకువచ్చేందుకు గ్యాస్ ధరలు పెంచడమే అవుతుందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న బారాలపై ఒక మాట కూడా మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి భజన చేయడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ భజన మానకుంటే రాబోయేటువంటి కాలంలో చంద్రబాబుకు తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చిన్న రహిమాన్,షమీం బేగం,నక్కి హరి,ప్రభాకర్,బిబి, శ్రీనివాసులు,వెంకటేష్,మదన గోపాల్,రాజు,సుంకన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# వాణిజ్య వినియోగ గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి



**నంద్యాల ప్రతినిధి. మే 03 . (నంది పత్రిక ):**కేంద్ర ప్రభుత్వం వాణిజ్య వినియోగ గ్యాస్ ధరను భారీగా పెంచడం దుర్మార్గమైన చర్య అని నంద్యాల సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ 50 సంవత్సరాల లో ఎన్నడు లేని విధంగా వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా 993 రూపాయలు పెంచడం దుర్మార్గం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. రాబోయే రోజుల్లో గృహ అవసరాల సిలిండర్ ధర కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు.తాను అధికారంలోకి వస్తే 100 రోజుల్లో నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తానని చెప్పి నేటికీ 12 సంవత్సరాలు గడుస్తున్న నరేంద్ర మోడీ గారు ధరల పెరుగుదలను అరికట్టలేక పోతున్నారు.ఏది ఏమైనా చిరు వ్యాపారులకు ఇబ్బందికరంగా ఉన్న వాణిజ్య సిలిండర్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు

## నిజం వైపు ..అక్షరపు అడుగు..!!



**నంది పత్రిక:**చీకటిని పారద్రోలే సూర్యకిరణంలా..అబద్ధపు తెరలను తొలగిస్తూ,నికార్సైన అక్షరమే ఆయుధమైన నీ కలం..నీ వెన్నంటు ఉండే నిజమైన బలం!నిశ్శబ్దాన్ని ఛేదించే నిర్భయ గళం,అక్షర సత్యాలతో ప్రతినిత్యం ప్రకాశించే..కళ్ళ ముందు కదిలే ఉషోదయ కిరణం,

**కలమే బలమైన వార్తా కిశోరం!** ప్రశ్నల సుడిగుండంలో ఈదుతున్నావు,లోకం నిద్రపోతున్న వేళ..నిజం కోసం నువ్వు నిరీక్షిస్తున్నావు,లోకానికి వెలుగు పంచేందుకు ఉదయిస్తున్నావు!రక్తం సిరాగా మారి కాగితంపై చిందినా. ఆత్మస్థైర్యాన్ని ఆయుధంగా మలిచి,నిజాన్ని నిర్భయంగా లోకానికి అందించేందుకు..చేతి కలం బలంతో ముందుకు సాగుతున్నావు!బెదిరింపుల సెగలు నీ గుండెను తాకినా..వెనకడుగు వేయని నీ సంకల్పమే,ప్రగతి రథచక్రంలో ప్రధాన భూమికగా..ప్రజాస్వామ్యానికి రక్షణ కవచంగా నిలిచావు!రాసే ప్రతి అక్షరం సమాజానికి మేల్కొల్పు,సామాన్యుడి ఆశలకు ఒక రూపకల్పన..నువ్వు వేసే ప్రతి అడుగు వారికి గొడుగులా..అన్యాయాన్ని ఎదిరించే కలం నీదొక్కడిదే కదా!స్వేచ్ఛా వాయువుల కోసం నిత్యం శ్రమించే..ఓ అక్షర యోధుడా! మాటల తూటాలు పేల్చే సైనికుడా!సత్యం నీ చిరునామా, ధైర్యం నీ ఊపిరి..సమాజానికి తోడుగా, ప్రజాపక్షాన వారధిగా నిలవాలి!కొప్పుల ప్రసాద్ నంద్యాల.

# నూతన దంపతులను ఆశీస్సులు అందించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి...



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఇసుకపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సిరిగిరి హరిచంద్ర రెడ్డి ధర్మపత్ని శేషమణి గార్ల కుమారుడు వంశీధర్ రెడ్డి వివాహ మహోత్సవం గోవింద పల్లెలోని మాధవరెడ్డి ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి ఆళ్లగడ్డ టిడిపి టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రత్యేక అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భూమా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ దాంపత్య జీవితం పరస్పర విశ్వాసం గౌరవం ప్రేమతో నిండినదిగా ఉండాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయ వేదిక అలంకరణలు వేదమంత్రాలు నడమా జరిగిన వివాహం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఆ ప్రాంతంలో ఆనంద వాతావరణ నింపగా గ్రామ ప్రజలు బంధువులు పెద్ద ఎత్తున హాజరై వేడుకకు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,సారెడ్డి నరసింహారెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్లు 0877-2256766, 9000822909.

## ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 3 నంది పత్రిక** నగరంలో సమస్యల పరిష్కారానికై టోల్ ఫ్రీ నెంబర్లు 0877-2256766, 9000822909 కు చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో చెత్త తొలగించకపోవడం, నీరు సరిగా సరఫరా కాకున్నా, మురుగునీటి కాలువలు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి తెలిపితే ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. కావున నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయ పనివేళల్లో టోల్ ఫ్రీ నెంబర్లు 0877-2256766, 9000822909 కు కాల్ చేయాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో చీఫ్ మే 3 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 4వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలియజేశారు.

# ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






## -మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో

**మంత్రాలయం. మే 03 . (నంది పత్రిక ):**కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గ కేంద్రం లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం ఆవరణంలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ అరుణ పతాకాన్ని ఎగరవేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల సమితి నాయకులు మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడం లో యువత పాత్ర కీలకమైనది, మన భారతదేశ స్వాతంత్ర పోరాటానికి మహత్తర చరిత్ర ఉంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భారత యువత అపార త్యాగాలు చేసింది. భారత దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజు గురు, అల్లూరి సీతారామరాజు, లాంటి అమరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని 1959 మే 3వ తేదీన అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) గా ఆవిర్భవించింది. దేశానికి వెన్నెముక యువత, దేశ భవిష్యత్తు కోసం 67 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంస్థ ఏఐవైఎఫ్, ప్రతి వయోజనులకి 18 సంవత్సరాలకు ఓటు హక్కు కావాలని పోరాడిన ఘనత, కార్పొరేట్ సంస్థలలో రిజర్వేషన్ల కోసం పోరాడిన ఘనత ఏఐవైఎఫ్ ది, యువతకు విద్య, వైద్య ,ఉపాధి రంగాలలో అవకాశాల కోసం, భారతదేశంలో క్యాన్సర్, ఎయిడ్స్ కంటే అతివేగంగా వ్యాప్తి చెందిన మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత ఏఐవైఎఫ్ ది అని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మంత్రాలయం మండల కార్యదర్శి ఎం, రాజు, ఉపాధ్యక్షుడు ఎం .విజయ్, సహాయ కార్యదర్శి చిన్నరాజు, పట్టణ కార్యదర్శి రాహుల్, చట్నాహల్లి శాఖ కార్యదర్శి నవీన్ కుమార్, కళ్ళు దేవ కుంట శాఖ కార్యదర్శి ప్రభాకర్, పట్టణ నాయకులు మనోజ్ , అజయ్, ఫణీంద్ర, అనిల్, రిషి లు పాల్గొన్నారు.

# సంధ్యా విక్రమ్ కుమార్ ను కలిసిన రంగాపురం గ్రామ ప్రజలు



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఆదివారం క్యాంపు కార్యాలయంలో సంధ్య విక్రమ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కోడుమూరు నియోజవర్గం సి.బెళగల్ మండలం మండలం రంగాపురం గ్రామస్తులు ఈ సందర్భంగా సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ ఇంత తీవ్రమైన ఎండలో తన పైన ప్రేమతో తనను కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాడు ఇలానే మీ ప్రేమ మీ ఆప్యాయత ఎల్లప్పుడూ మీ బిడ్డపై ఉండాలని మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మీ సంపూర్ణ మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం జనసేన పార్టీ బలోపేతానికి మనమంతా సైనికుల పని చేద్దామని పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి గ్రామానికి ప్రతి గడపకు చేరువచేసి ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచినిని చేస్తున్న మంచిని ప్రజలకు చేరువ చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# పెద్ద కొట్టాల గ్రామంలో ఘనంగా పరిశుద్ధ జేసునామ దేవాలయ శతాబ్ది ఉత్సవాలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





**నంద్యాల ప్రతినిధి. మే 03 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో వెలసిన పరిశుద్ధ జేసునామ దేవాలయ శతాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ చర్చి నిర్మించి వంద ఏళ్లు పూర్తి కావడంతో గ్రామస్తులు, క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు మరియు వేడుకలను నిర్వహించారు. ఈ చారిత్రాత్మక వేడుకలకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శిల్పా రవి రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయం గ్రామ ప్రజలకు ఎంతో ఆత్మీయమైనదని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చర్చి పెద్దలను, గ్రామ ప్రజలను కలిసి ఆయన శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా రవి రెడ్డి వెంట వైసీపీ నేతలు పలువురు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐటిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు వేధింపులకు తాళలేక కర్నూలులో ఓ యువకుడు ఆత్మహత్య





**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ నగరంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన సతీష్ ప్రేమ వ్యవహారం లో ఐటిడిపి పార్టీ నేత, రాష్ట్ర మంత్రి టిజి భరత్ అనుచరుడు గట్టు తిలక్, పోలీసులు వేధింపులతో సతీష్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు కర్నూలు నగరంలోని శ్రీరాంనగర్ చెందిన సతీష్, అతని ప్రియురాలు గత 15 సంవత్సరాలుగా ప్రేమ లో ఉన్నారు. సతీష్ ప్రియురాలిని వదిలేయాలని గట్టు తిలక్, త్రీ టౌన్ పోలీసులతో కలిసి రెండు రోజులుగా స్టేషన్ చుట్టు తిప్పి వేధింపులకు గురిచేశాడు అమ్మాయిని పలకరించవద్దంటూ ఫోన్ చేయొద్దని బెదిరించిన గట్టు తిలక్ సతీష్ అనే యువకుడి సూసైడ్ నోట్ లో తన చావుకి కారణం గట్టు తిలక్ అంటూ ఉరివేసుకుని ఆత్మహత్య విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి కుటుంబానికి భరోసా కల్పించిన టిడిపి నేత తిలక్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఎస్వీ మోహన్ రెడ్డి.గట్టు తిలక్ పై కేసు నమోదు చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# నంద్యాలలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు



## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహణ 1434 మందికి పరీక్ష.. 36 మంది గైర్హాజరు

**నంద్యాల బ్యూరో, మే 03(నంది పత్రిక):–** జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, పీఎస్సీ & కెవీఎస్సీ డిగ్రీ కాలేజ్, ఎస్వైవిసీపీ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, బస్టాండ్ సమీపంలోని గవర్నమెంట్ హైస్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 5 నీట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో 4 కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్ పరీక్ష నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిటీ కోఆర్డినేటర్ టి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 1,434 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయించగా, అందులో 36 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించగా, పి.డబ్ల్యు.డి అభ్యర్థులకు అదనంగా ఒక గంట సమయం (సాయంత్రం 6.00 గంటల వరకు) కేటాయించినట్లు వివరించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎలాంటి అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలీస్ బందోబస్తు మరియు ఇంటెలిజెన్స్ విభాగాల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్ష అనంతరం ఆన్సర్ షీట్లను భద్రతా నిబంధనల ప్రకారం పోస్టాఫీస్ ద్వారా పంపించే చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన 500 మందికి వైద్య సేవలు



**వెలుగోడు, మే 03 (నంది పత్రిక):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో వెలుగోడు వాసవి క్లబ్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక లిటిల్ ఏంజెల్స్ పాఠశాల ఆవరణలో ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.వాసవి క్లబ్ అధ్యక్షులు బలుసా రాము, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి నాగేళ్ల చంద్రశేఖర్, జోన్ చైర్మన్ సంజీవరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. శిబిరం ప్రారంభ వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ “ఆరోగ్యమే మహాభాగ్యం” ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. వినోద్ కుమార్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. అరుణకుమారి, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.సి. లక్ష్మయ్య, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ ఎన్. సుసుమ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.వి. సుధాకర్, దంత వైద్య నిపుణులు డాక్టర్ కొప్పుల అర్చనలు నిపుణ వైద్యులు పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.ఈ శిబిరానికి దాదాపు 500 మంది హాజరై వైద్య సేవలు పొందారు. వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ జిల్లా గవర్నర్ లింగం నాగ శైలజ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాదం నాగేంద్ర జిల్లా క్యాబినెట్ సెక్రటరీ గూండ సునీత, వెలుగోడు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు లాలం సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని తమ సహకారం అందించారు.అదేవిధంగా వెలుగోడు వనిత క్లబ్ సభ్యులు, టిడిపి మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, బి ఎస్ ఎఫ్ సి ఐ రియాజుల్ రెహమాన్, ఆర్మీ ఆఫీసర్ అక్బర్, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# నంద్యాల ఆర్టీసీ బస్ స్టేషన్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



## అపరిశుభ్రతపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి టాయిలెట్ల నిర్వహణ, ఫ్యాన్ల పనితీరుపై ఆక్షేపణ లోపాల సవరణకు వారం రోజుల గడువు

**నంద్యాల బ్యూరో, మే 03(నంది పత్రిక):–** జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం నంద్యాల జిల్లాలో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నంద్యాల ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం, టాయిలెట్ల నిర్వహణలో నిర్లక్ష్యం, అలాగే ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడం వంటి అంశాలపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా శుభ్రత, సౌకర్యాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశిస్తూ, ఇందుకు వారం రోజుల గడువు విధించారు. నిర్దేశించిన గడువులో మార్పులు కనిపించకపోతే సంబంధిత డిపో మేనేజర్ (డిఎం)పై కఠిన చర్యలు తప్పవన్నారు. తనిఖీ సందర్భంగా బస్ స్టేషన్ పరిధిలోని ప్రతి దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. డ్రైవర్లు, కండక్టర్లతో మాట్లాడి వారి విధుల నిర్వహణపై సమాచారం తెలుసుకున్నారు. అలాగే ప్రయాణికులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, ‘స్త్రీ శక్తి’ కార్యక్రమం కింద విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్లను కలెక్టర్ అభినందిస్తూ, వారి సేవలను ప్రశంసించారు. మహిళల భాగస్వామ్యం రవాణా రంగంలో మరింత పెరగాలని ఆకాంక్షించారు.



# తిరుమలలో పెరిగిన రద్దీ.. ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లు

వారాంతం కావడంతో తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. ఇవాళ ఆదివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల ఏటీజీహెచ్ వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 16 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం (మే 2) ఒక్కరోజే 91,005 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 36,257 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం రూ. 3.37 కోట్లుగా నమోదైంది. శుక్రవారంతో పోలిస్తే దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో టీటీడీ అధికారులు క్యూలైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. దర్శనానికి ఎక్కువ సమయం పడుతున్నందున, భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.

# నంద్యాల మండలం లో దారితప్పిన స్వచ్ఛరథం

**నంద్యాల రూరల్, మే 3(నంది పత్రిక):-** గ్రామాల్లో వ్యర్థాలు తగ్గించి.. ప్రజలకు స్వచ్ఛ తపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛరథం కార్యక్రమం లక్ష్యం నెరవేరడం లేదు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఎంతో ముందుచూపుతో మండలానికి ఒక స్వచ్ఛరథాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో వాహనం తిరుగుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, పుస్తకాలు, అట్టలు, ఇతర సామాగ్రిని కొనుగోలు చేసి వాటికి ప్రతిఫలంగా ఇంటికి అవసరమైన నిత్యావసరాలు, డబ్బులు అందించాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. ప్రజల నుంచి సేకరించిన వ్యర్థాలకు ప్రతిఫలంగా ఇవ్వాల్సిన సొమ్ములోను నిర్వాహకులు కోత విధిస్తున్నారు.నంద్యాల మండలానికి కేటాయించిన స్వచ్ఛరథం నిర్వా హకులు ప్రజల నుంచి ప్లాస్టిక్ ను కిలో రూ. 15కు బదులుగా రూ.10, పుస్తకాలు కిలో రూ.10కు బదులుగా రూ.5, ఇనుము రూ.20కు బదులుగా రూ.15కు కొనుగోలు చేస్తున్నారు. వీటితో పాటు తూకంలోనూ కోత




విధిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన స్వచ్ఛరథంలో సైతం మోసాలు జరుగుతుండటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్ణయించిన ధర కంటే తక్కువకు కొనుగోలు చేయటంపై ప్రజలు ప్రశ్నిస్తే.. తమకు పెట్రోల్, ఇతర ఖర్చులు ఎవ్వరూ ఇవ్వడం లేదనే సమాధానం వస్తోంది.

**పర్యవేక్షణ ఏది**

స్వచ్ఛరథం సేవలు ప్రజలకు పారదర్శ కంగా అందాలంటే అధికారుల పర్యవేక్షణ అవసరం. వీటిని పర్యవేక్షించాల్సిన ఎంపీడీవోలు కేవలం ఫొటోలకే పరిమితం కావడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. పర్యవేక్షణ లేమితో నిర్వాహకులు తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. స్వచ్ఛరథం నిర్వహణకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.25 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. నెలకు సుమారు 4 టన్నుల వరకు వ్యర్థాలు సేకరించాలి. ప్లాస్టిక్, ఇనుము, పుస్త కాలను బయటి వ్యాపారులు స్వచ్ఛరథం నిర్వాహకులు చెల్లిస్తున్న ధర కంటే ఎక్కువకు కొనుగోలు చేస్తున్నారు. ప్లాస్టిక్ కిలో రూ.20, పుస్తకాలు రూ.15, పేపర్లు రూ. 30 చొప్పున కొనుగోలు చేస్తు న్నారు.అధికారులు మాత్రం నిర్ణయించిన ధర కంటే తక్కువకు కొనుగోలు చేయ డంపై తగిన చర్యలు తీసు కుంటామని పేర్కొన్నారు.

# “టీడీపీ నాయకుల సమిష్టి కృషితో నంద్యాల మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుందాం“





### 25ఏళ్ళ నిరంకుశ కుటుంబ పాలన నుండి నంద్యాల మున్సిపాలిటిని విముక్తి చేద్దాం- ఫిరోజ్ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా.

**నంద్యాల సిటీ బ్యూరో మే 3 ( నంది పత్రిక )** తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ క్లస్టర్ల ఆత్మీయ అల్పాహార సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ తెలుగుదేశం పార్టీ నాయకులందరితో కలసి అల్పాహారం సేవించారు. అనంతరం చీఎం ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొంటూ ప్రజలను ఏకం చేసి, సమిష్టిగా కృషి చేసిన ఫలితంగా నంద్యాలలో మంత్రి చీఎం ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించి టీడీపీ జెండాను ఎగరేశామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, ప్రజల విశ్వాసాన్ని ఆధారాభిమానలను పొందామని తెలిపారు.రాబోయే రోజుల్లో బూత్ వారీగా ప్రణాళికలను సిద్ధం చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి చేరుకొని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని,

పార్టీ పట్ల నిబద్ధత చూపిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.అదే విధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమై, సమిష్టి కృషితో ప్రజల మద్దతుతో నంద్యాల మున్సిపల్ పీఠాన్ని అత్యంత భారీ మెజారిటీతో కైవసం చెయ్యాలని చీఎం ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్, మాజీ కౌన్సిలర్ శివ శంకర్ యాదవ్, కొండారెడ్డి, అజ్మీర్, కృపాకర్,గోవిందనాయుడు, మల్లెల భాస్కర్, సగినాల తిమ్మయ్య,బింగుమాళ్ళ శ్యాం సుందర్ గుప్తా, జాకీర్, అక్బర్, సుధాకర్, కామిని మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా

**బనగానపల్లెమే 3నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి నంద్యాల జిల్లా, బనగానపల్లి మండలం, నందవరం గ్రామ వాస్తవ్యులు కీ“శే“ డి. గంగన్న వారి దర్మపత్ని కీ“శే“ తిమ్మక్క జ్ఞాపకార్థం వారి మనమళ్లు దేరంగుల బాలంజనేయులు



దేరంగుల నాగార్జున వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 1,50,116/- రూ చందాను ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

# చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరెడ్డి

**బనగానపల్లె మే 3నందిపత్రిక** నందికొట్కూరు మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి ఆదివారం నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దర్శనార్థం నందవరం చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చక వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజ కార్యక్రమములు జరిపి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమం లో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి .వి. కుమార్ రెడ్డి ఆలయ చైర్మన్ పి వి. నాగార్జున రెడ్డి ,ఆలయ అర్చకులు,సిబ్బంది,గ్రామస్తులు వెంగన్న పాల్గొన్నారు.



# కానాల లో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు,ర్యాలీ.



**నంద్యాల సిటీ బ్యూరో మే 3 ( నంది పత్రిక )**నంద్యాల మండలం కానాల గ్రామంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఆదివారము నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరాం , నంద్యాల తాలూకా ఎస్సై, నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది , నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆద్వర్యంలో నిర్వహించారు. నంద్యాల మండలం కానాల గ్రామం లోని పెద్దమ్మ గుడి సర్కిల్ ఏరియా నుంచి మహిళా చట్టాలపై , శక్తి యాప్లపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మహిళా సంరక్షణ కొరకు శక్తి టీమ్లు మరియు శక్తి యాప్లను ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. ఏదైనా నేరాలు జరిగినప్పుడు 112 మరియు సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 మీ గ్రామంలో చిన్నపిల్లలకు పెళ్లిళ్లు చేయడం గాని వారికి చట్టరిత్తే నేరము అలా ఎవరైనా చిన్న పిల్లలకు పెళ్లిళ్లు చేస్తే మీ స్థానిక పోలీస్ స్టేషన్కు గాని లేదా మహిళా పోలీస్ స్టేషన్కు గాని లేదా శక్తి యాప్ లోని 112 ఫోన్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగలరని సైబర్ నేరాలు నిత్యం ప్రతిరోజు ఏదో ఒకచోట సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయి. మీకు తెలియని ఫోన్ల నుంచి ఫోన్లు వచ్చిన లేదా వీడియో కాల్స్ వచ్చిన మీరు ఆ ఫోన్లను ఎత్తకపోవడం మంచిదని ఏదైనా పని నిమిత్తము నంద్యాల టౌన్ లో వచ్చినప్పుడు ఒంటరి మహిళలుగా ఉన్నప్పుడు మీరు ఊరికి పోలేని పరిస్థితులు ఉంటే ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఏర్పాటు చేసినటువంటి సఖి వన్ స్టాప్ సెంటర్లను ఉపయోగించుకో గలరని మీకు అక్కడ వసతి మరియు భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మీ ఊర్లలో మీకు సంబంధించిన ఫోన్లలో శక్తి యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని ఆపద సమయంలో మీ ఫోన్లో శక్తి యాప్ ఉంటే మీకు సంరక్షణ గా ఉంటుందని చిన్న పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకపోవడం మంచిదని ఏదైనా అనవసరము అయినటువంటి ఈకేవైసీలను ఓపెన్ చేయకపోవడం మంచిదని ఈరోజు కానాల లో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి పెద్దమ్మ గుడి నుండి కానాల గ్రామ సర్కిల్ వరకు ర్యాలీ చేయడం జరిగినది ఈ ర్యాలీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరాం , తాలూకా ఎస్సై , తాలూకా పోలీస్ సిబ్బంది , మహిళా పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది , కానాల గ్రామ మహిళలు పాల్గొనడం జరిగినది



# రుద్రవరంలో వైభవంగా పెద్దమ్మ తల్లి 16 రోజుల పండుగ





**రుద్రవరం ప్రతినిధి మే 03 (నంది పత్రిక):** మండల కేంద్రమైన రుద్రవరంలో పెద్దమ్మ తల్లి 16 రోజుల పండుగ ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. గత నెల 20, 21 తేదీలలో నిర్వహించిన గ్రామ దేవత పెద్దమ్మ జాతర నేటితో 16 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు పెద్దమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కుంభం ఒలికించి, అంబలితో గ్రామంలోని నాలుగు దిక్కులా చల్లదనం చేస్తూ గ్రామ శాంతిని కోరుకున్నారు. జాతర ప్రారంభం రోజున గ్రామానికి ముడుపు కట్టిన నాటి నుండి, నిన్నటి వరకు గ్రామస్తులందరూ ఎటువంటి శుభకార్యాలు నిర్వహించకుండా, మాంసాహారానికి దూరంగా ఉంటూ కఠిన నియమాలు పాటించారు. 16 రోజుల పండుగ పూజలు ముగియడంతో, నేటి నుండి గ్రామంలో శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని, మాంసాహార నిరోధన నిబంధనలు ముగిశాయని గ్రామ పెద్దలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పెద్దకొట్టాల గ్రామంలో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో మే 3 ( నంది పత్రిక )**పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఒక వరమని రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల మండలం, పెద్దకొట్టాల గ్రామానికి చెందిన అనుపు రెడ్డి ప్రభావతి అనారోగ్య కారణాలతో చికిత్స పొంది, ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారని . ప్రభుత్వం నుండి మంజూరైన ఈ సహాయక చెక్కును మంత్రి ఫరూక్ ఆదివారం స్వయంగా లబ్ధిదారుల నివాసానికే వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ప్రోటోకాల్ కంటే బాధ్యత ముఖ్యం అన్నట్టుగా, మంత్రి ఫరూక్ స్వయంగా లబ్ధిదారురాల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వైద్య ఖర్చుల భారం వల్ల ఏ పేద కుటుంబం ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. నేరుగా మంత్రి ఫరూక్ గారే తమ ఇంటికి వచ్చి చెక్కును అందజేయడంపై ప్రభావతి గారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు మంత్రి ఫరూక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివనాగిరెడ్డి , పగిడేల ప్రేమనాథ్ రెడ్డి (పిఏసిఎస్ చైర్మన్), నాలి రాజేష్ యాదవ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో అన్నదాన సేవకు రూ. లక్ష విరాళం

**మంత్రాలయం , మే 3,నంది న్యూస్** :- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో అన్నదాన సేవకు సత్యసాయి జిల్లా నారా నాగేపల్లి ప్రాంతానికి చెందిన సి ఆర్ లక్ష్మిబాయి అనే భక్తురాలు రూ. లక్ష విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. వారికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థుల ఫల మంత్రాక్షితాలు ఇచ్చి ఆశీర్వదించారు.

### పెద్దకొట్టాల పరిశుద్ధ జేసునామ దేవాలయ నూరు వసంతాల జూబిలి వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో మే 03 ( నంది పత్రిక )**నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామంలోని పరిశుద్ధ జేసునామ దేవాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న శతాబ్ది వేడుకలు (1926 – 2026) అత్యంత వైభవంగా పెద్దకొట్టాల గ్రామంలో జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 1926 లో ప్రారంభమై, 2026 నాటికి 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రను పూర్తి చేసుకున్న ఈ దేవాలయం భక్తికి, సేవకు నిలయంగా నిలిచిందని అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా, సమాజంలో సర్వమత సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని, ప్రజలందరూ ఐకమత్యంతో కలిసి ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ శతాబ్ది వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురువులకు, సంఘస్తులకు మరియు పెద్దకొట్టాల గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివనాగిరెడ్డి , పగిడేల ప్రేమనాథ్ రెడ్డి (పిఏసిఎస్ చైర్మన్), నాలి రాజేష్ యాదవ్, వంట్ల వీర కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, మిద్దె ఉసేని తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**నంద్యాల సిటీ బ్యూరో మే 3 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలో 1998–2001 బ్యాచ్ బి.కాం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.కోర్సు పూర్తి చేసి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ "రజతోత్సవ వేడుకలు" నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీరామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడు అది విద్యాసంస్థకు, గురువులకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించి నేడు వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

తమకు విద్యాబుద్ధులు నేర్పించి, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి పునాదులు వేసిన ఆనాటి అధ్యాపకులను విద్యార్థులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వెండి పండగ వేళ గురువుల ఆశీస్సులు తీసుకోవడం తమ అదృష్టమని విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. దాదాపు పాతికేళ్ల తర్వాత తమ క్లాస్‌మేట్స్‌ను కలుసుకోవడంతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఆనాటి కాలేజీ రోజులను, తీపి జ్ఞాపకాలను విద్యార్థులు ఒకరితో ఒకరు పంచుకున్నారు. పాత మిత్రులను చూసి మురిసిపోతూ, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ విద్యాసంస్థల అధ్యాపక బృందం, 1998-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**కేసముద్రం, మే 03(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపల్ పరిధిలోని విలేజ్ కేసముద్రం 8 వార్డుకి చెందిన ఎస్.కె తహేరకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆదివారం కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు కౌన్సిలర్ లతో కలిసి భూమి పూజ నిర్వహించి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, కనుకల సుభద్ర రాంబాబు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.2 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల స్విమ్మింగ్ పూల్ ప్రారంభం




## యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చేలా శిక్షణ పొందాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 3నంది పత్రిక**

తాడేపల్లిగూడెం పట్టణంలో రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యువత కోసం ఈత పోటీలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పి4 కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ఈ స్విమ్మింగ్ పూల్ పట్టణానికి గర్వకారణమని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో, ఆర్వో ఫిల్ట్రేషన్ సిస్టమ్, శుభ్రత నిర్వహణ విధానాలతో నిర్మించబడిన ఈ సదుపాయం యువతకు అత్యుత్తమ శిక్షణ అందించేలా రూపొందించబడిందన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్వహణ బాధ్యతలను మున్సిపాలిటీ తీసుకుంటుందని, యువత అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని కోరారు. ఇలాంటి ఆధునిక సదుపాయం సమీప ప్రాంతాల్లో లేకపోవడం వల్ల ఇది ప్రత్యేకమైనదని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. ఇతర పట్టణాలకు వెళ్లి శిక్షణ పొందాల్సిన అవసరం లేకుండా స్వస్థలంలోనే అవకాశాలు లభిస్తున్నాయని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు.

స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం, స్థానిక నాయకుల సహకారంతో నిర్మాణం విజయవంతంగా పూర్తయిందన్నారు. ప్రభుత్వం క్రీడారంగాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని, యువత అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని సూచించారు. గతంలో నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమైన ఈ ప్రాజెక్ట్ ప్రస్తుత ప్రభుత్వంలో పూర్తి కావడం ఆనందదాయకమని తెలిపారు. ప్రజలు ఇకపై ప్రమాదకరమైన ప్రదేశాలకు వెళ్లకుండా సురక్షితంగా ఈత కొట్టే అవకాశం కలిగిందన్నారు. శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత వాటిలో చురుకుగా పాల్గొనాలని కోరారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, మండల రెవెన్యూ అధికారి టి.రాజరాజేశ్వరి, జనసేన నాయకులు బొలిశెట్టి రాజేష్, బీజేపీ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు..




# పిడుగుపాటుతో మూడు కాడెడ్లు మృతి.




**కేసముద్రం, మే 03(నంది పత్రిక):**ఆదివారం కురిసిన అకాల వర్షానికి పడిన పిడుగుపాటుతో 5 లక్షల విలువైన మూడు కాడెడ్లు మృతి చెందిన ఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన బత్యం సమ్మయ్యకు చెందిన మూడు కాడెడ్లు పిడుగుపాటుతో మరణించాయి. కాడెడ్ల మృతితో రైతు రోదనలు ఆవేదన కలిగించాయి. గ్రామస్తులందరూ చనిపోయిన కాడెడ్లను చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు నీరుటి జలంధర్ చనిపోయిన ఎడ్లను చూసి చలించిపోయి ప్రభుత్వం రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మే 4న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 3నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎ స్ ) కార్యక్రమాన్ని ఈ సోమవారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ వీవవనిశీఖఎ.ఖజా.స్త్రశీజ.ఱఅ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు,యువత ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

## ఈనెల 11నుండి పినాక ఉచిత శిక్షణ తరగతులు.

## నగరపాలక సంస్థ అకౌంట్స్ ఆఫీసర్ కె.రఘునందన్.

## రాయలసీమ రవికుమార్.

## కోర్స్ డైరెక్టర్,పినాక.

## రాష్ట్ర అధ్యక్షులు, ఆర్వీపీఎస్.

**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు విశాఖపట్నం ఇన్కమ్ టాక్స్ కమిషనర్ బి.యాదగిరి,అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మీ హైస్కూల్ లో ఈ నెల 11వ తేదీ నుండి మొదలయ్యే స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్,పర్సనాలిటీ డెవలప్మెంట్,బ్యాంకింగ్,గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ అకౌంట్స్ ఆఫీసర్ కె.రఘునందన్, పినాక కోర్స్ డైరెక్టర్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్,ప్రముఖ గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య,ఎస్టీబీసీ కళాశాల ప్రిన్సిపాల్ సునీతా రోజ్,డాక్టర్ శ్రీహరి,మదాసి/ మదారి కురువ సంఘాల నాయకులు కురువ ఎల్లప్ప, మదాసికురువ తిరుమలేశు,మదాసికురువ సుంకన్న,బత్తిన కిరణ్ కుమార్ కోరారు.కర్నూలు నగరంలోని స్థానిక ఎన్ ఆర్ పేట లో గల శ్రీలక్ష్మి హై స్కూల్ లో పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. గత 13సంవత్సరాలుగా రాయలసీమ జిల్లాల్లో పినాక ప్రజా సాధికార ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ కోర్సును ఈ సంవత్సరం కర్నూలు నగరంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద ఎన్,ఆర్ పేటలో గల శ్రీలక్ష్మీ హైస్కూల్ లో నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఉచితంగా కోర్సుతో పాటు ఉచితంగా కోర్స్ మెటీరియల్, మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం, అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేసామని అడ్మీషన్ల కోసం కోర్స్ డైరెక్టర్ రాయలసీమ రవికుమార్ సెల్:9177764147,9640969891 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ,మదాసి/ మదారి కురువ సంఘాల నాయకులు శ్రీనివాసులు,కల్లూరు శివ, భరత్ కుమార్,కురువ లాలి,కె.రాము,అడ్వకేట్ గణేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 4వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆ ర్ ఎస్ ) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

**ఏలూరు,బ్యూరో చీఫ్ మే, 3 నంది పత్రిక :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=ా) సేవలను ఈ నెల 4 వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల 4వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: హ్ట్ట్జూం://ఎవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు



# అభయాంజనేయుని ఆశీస్సులు రాష్ట్రానికి శ్రీరామరక్ష:మంత్రి కందుల దుర్గేష్





**తణుకు మండలం వేల్పూరులో జరిగిన శ్రీ సువర్చలా సహిత ఆంజనేయస్వామి వారి త్రయాహ్నిక, దివస, యంత్ర విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ దంపతులు**

**భక్తి ప్రపత్తులతో శ్రీ సువర్చలా సహిత ఆంజనేయ స్వామి శాంతి కళ్యాణం..లోకకల్యాణార్థం జరిగిన హోమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**

**తణుకు:బ్యూరోచీఫ్ మే 3 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామం ఆదివారం భక్తి సాగరంలో ఓలలాడింది. గ్రామంలోని బైపాస్ రోడ్డు సమీపంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సువర్చలా సహిత ఆంజనేయస్వామి వారి త్రయాహ్నిక దివస యంత్ర విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ పవిత్ర కార్యక్రమంలో తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, కృష్ణతులసి దంపతులతో కలిసి మంత్రి దుర్గేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేల్పూరు క్షేత్రంలో అత్యంత ఎత్తైన 45 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఈ ప్రాంతానికే గర్వకారణమని మంత్రి దుర్గేష్ కొనియాడారు. భక్తిశ్రద్ధలతో, సేవాభావంతో నిర్మించిన ఈ ఆలయం భవిష్యత్తులో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని ఆయన ఆకాంక్షించారు. గత రెండు రోజులుగా శాస్త్రోక్తంగా సాగుతున్న విఘ్నేశ్వర పూజ, అంకురారోపణ, అగ్నిమథనము, యాగశాల ప్రవేశం వంటి పవిత్ర క్రతువులను మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. మూడవ రోజైన ఆదివారం జరిగిన యంత్ర-విగ్రహ ప్రతిష్ఠ, గోపూజ, పూర్ణాహుతి మరియు శ్రీ సువర్చలా సహిత అభయాంజనేయస్వామి వారి శాంతి కళ్యాణోత్సవంలో మంత్రి దుర్గేష్ పాల్గొని హోమకుండాన్ని భక్తితో దర్శించుకున్నారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు.హనుమంతుడు బుద్ధి, బలం, యశస్సును ప్రసాదించే దైవమని, 45 అడుగుల అభయ హస్త ముద్రలో ఉన్న ఆంజనేయుడు భక్తుల కష్టాలను తీర్చి, రక్షణ కవచంలా నిలుస్తాడని తెలిపారు. అంతకుముందు వేల్పూరు గ్రామానికి విచ్చేసిన మంత్రి దుర్గేష్ కు స్థానిక ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మరియు గ్రామస్తులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజా ప్రతినిధులు మరియు ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు యువకుడి సైకిల్ యాత్ర
## బనగానపల్లెకు చేరుకున్న యాత్ర
### 51,000 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసిన కర్రి రాము ఆచార్యకు బీసీ ఇందిరా రెడ్డి సత్కారం



**బనగానపల్లె మే 3నందిపత్రిక** పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు విశాఖపట్నానికి చెందిన 21 ఏళ్ల యువకుడు కర్రి రాము ఆచార్య చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం బనగానపల్లె చేరుకుంది సేవ్ ట్రీస్ - సేవ్ వాటర్ అనే నినాదంతో ప్రారంభించిన ఈ యాత్రలో ఆయన నేపాల్, భూటాన్ దేశాలతో పాటు భారతదేశంలోని 28 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రయాణించి మొత్తం 51,000 కిలోమీటర్ల దూరాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలు తీవ్రమవుతున్న ఈ సమయంలో, చెట్ల సంరక్షణ మరియు నీటి పరిరక్షణ అవసరాన్ని ప్రజలకు చేరవేయడమే తన లక్ష్యమని రాము ఆచార్య తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు సందర్శిస్తూ ప్రజలకు పర్యావరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఆయన తన యాత్రను కొనసాగించారు. బనగానపల్లె పట్టణానికి చేరుకున్న రాము ఆచార్యకు స్థానికంగా ఘన స్వాగతం లభించింది. ఆయన కృషిని గుర్తించిన మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి రాము ఆచార్యను తమ నివాసానికి ఆహ్వానించి, ఆయనతో కలిసి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఇది ఒక ప్రతీకాత్మక చర్యగా నిలిచింది.ఇంతటి గొప్ప యాత్రను విజయవంతంగా పూర్తి చేస్తున్న రాము ఆచార్యను బీసీ ఇందిరా రెడ్డి ఘనంగా సత్కరించి, ఆయనకు అభినందనలు తెలిపారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొని రాము ఆచార్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మఠంలో కర్నూలు జిల్లా న్యాయమూర్తి జి. కబర్ది



**మంత్రాలయం , మే 3,నంది న్యూస్** :- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ది కుటుంబ సభ్యులతో ఆదివారం సాయంత్రం వచ్చారు. వీరికి మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున , మఠం అధికారులు స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని ,ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి మఠం పీఠాధిపతులు సుభదేంద్ర తీర్థులు శేషవస్త్రం ,ఫల మంత్రాక్షితాలు ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి , మఠం అధికారులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం.





**సీనియర్ పాత్రికేయులు భూపాల్ ,పగడం జయ రాజు మరియు సామాజిక వేత్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు లను సన్మానించిన పాత్రికేయులు.**

**నందికొట్కూరు మే 3(నంది పత్రిక)** ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నందికొట్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చెంత ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకను పట్టణ నంది పత్రిక పాత్రికేయులు పగడం గోపి అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజికవేత్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వి రఘురామమూర్తి హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాత్రికేయులు మరియు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు లు కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు స్మరించుకుంటూ మౌనం పాటించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజికవేత్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి మాట్లాడుతూ సమాజ హితం కోసం ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రజా పక్షాన నిలుస్తూ, అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహదపడుతున్న రంగం పత్రికా మరియు మీడియా రంగమని వారు కొనియాడారు. కానీ నేడు నిజాలను నిర్భయంగా రాస్తూ, అవినీతి అక్రమాలను ఎండగట్టే పాత్రికేయలపై దాడులకు మరియు హత్యలు చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీనియర్ పాత్రికేయులకు భూపాల్, పగడం జయరాజు మరియు సామాజికవేత్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు కు ఘన సన్మానం :

పత్రికా మరియు మీడియా రంగంలో రాణిస్తూ సమాజ హితం కోసం పనిచేసిన సీనియర్ పాత్రికేయులు భూపాల్, పగడం జయరాజు (ప్రైమ్ 9)లను మరియు సమాజ హితం కోసం సామాజిక సేవా దృక్పథంతో పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న సామాజికవేత్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు లను శాలువా కప్పి పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఏం స్వామన్న ఆంధ్రప్రభ రూరల్ , ఎన్టీవీ రాజా, ప్రజా ప్రతిభ అబ్దుల్లా,క్యాపిటల్ వాయిస్ పగడం నాగరాజు, ఉమర్ భాష(వై కే న్యూస్ )మన ప్రజాశక్తి పసుల శ్రీనివాసులు నాయుడు, ప్రజా వార్త పగడం హరి తదితరులు పాల్గొన్నారు.

## వి వో ఏ లకు 5జి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





**బనగానపల్లె మే 3నందిపత్రిక** డ్వాక్రా సంఘాల వి వో ఏ లకు ఆదివారం మంత్రి బీసి జనార్దన్ రెడ్డి 5జి ఫోన్లు పంపిణీ చేశారు.స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారత, సాంకేతికత వినియోగాన్ని పెంచే లక్ష్యంతో, బనగానపల్లెలో గ్రామ సంఘాల సహాయకులకు అత్యాధునిక 5జి స్మార్ట్ ఫోన్లను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు.డ్వాక్రా సంఘాల రికార్డులను డిజిటలైజ్ చేయడం, పొదుపు రుణాల వివరాలు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగంగా సమర్థవంతంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం విఓఏ లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేస్తున్నది.ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూబనగానపల్లె లో దాదాపు 178 మంది బుక్ కీపర్ లకు సెల్ఫోన్లు పంపిణీ చేసాము.. త్వరలో మిగిలిన 53 మందికి కూడా పంపిణీ చేస్తామని ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి.. ఇంట్లో కూర్చుని సెల్ఫోన్ ద్వారా మొత్తం వ్యవస్థను ఆపరేట్ చేసే పరిస్థితి నెలకొంది. సాంకేతికతను అందిపుచ్చుకోవాలనే ఆలోచనతో గ్రామ సంఘాల సహాయకులకు సీఎం చంద్రబాబు మొబైల్ ఫోన్లు ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఇటువంటి అంశాల్లో ఎటువంటి చొరవ తీసుకున్న పాపాన పోలేదు డ్వాక్రా మహిళా సంఘాలు సీఎం చంద్రబాబుకు మానస పుత్రికలు అన్నారు. రాష్టంలో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నప్పటికీ దాదాపు 15 - 20 వేల రూపాయలు విలువచేసే ఫోన్లను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు బుక్ కీపర్లు టెక్నాలజీని అందిపుచ్చుకుని మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని సూచించారు.



# రోడ్ అండ్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**బీమవరం బ్యూరో చీఫ్ మే 3,నంది పత్రిక** పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామ పరిధిలోని రైల్వే గేటు వద్ద ప్రతిపాదితంగా నిర్మించనున్న రోడ్ అండర్ బ్రిడ్జ్ (ఆర్ యు బి) నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్.యు.బి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, ట్రాఫిక్ సౌకర్యాల మెరుగుదల, స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రస్తుత రైల్వే గేటు వద్ద తరచుగా ఏర్పడే ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ఈ ఆర్.యు.బి నిర్మాణం కీలకమని అధికారులు వివరించారు. అయితే, ప్రతిపాదిత నిర్మాణం కారణంగా గ్రామంలోని పంచాయితీ మంచినీటి చెరువు కొంత భాగం ప్రభావితమయ్యే అవకాశం ఉందని, అదేవిధంగా సుమారు 32 గృహాలకు నష్టం కలగవచ్చని అధికారులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సవివరంగా అధ్యయనం చేసి, ప్రభావిత ప్రాంతాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని తహసిల్దార్‌ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా, సంబంధిత శాఖల మధ్య సమన్వయం కల్పించి, ప్రజలకు తక్కువ నష్టం కలిగే విధంగా ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అవసరమైతే పునరావాస చర్యలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పెంటపాడు తహసిల్దార్ సునీల్ కుమార్, విఆర్వో, మండల సర్వేయర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# భాజపాలోకి భారీగా చేరికలు





## అభిరుచి మధు సమక్షంలో కమలం గూటికి రుషికేశవ రెడ్డి క్రాంతినగర్, బొమ్మలసత్రంలో పార్టీ పతాకావిష్కరణ.. క్రాంతి నగర్ లో 400 మంది తో కలిసి ఇంటింటి పర్యటన

**నంద్యాల సిటీ బ్యూరో మే 3 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేరికల పర్వం కొనసాగుతోంది. పట్టణంలోని క్రాంతినగర్ ప్రాంతానికి చెందిన రుషికేశవ రెడ్డి ఆదివారం తన అనుచరులు, సన్నిహితులతో కలిసి భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సమక్షంలో పార్టీలో చేరారు. క్రాంతి నగర్ లోకి బిజెపి జిల్లా అధ్యక్షులు చేరుకోవడంతో ఊహించని విధంగా భారీ ర్యాలీ నిర్వహించారు.డప్పుల మోతల మధ్య జరిగిన ర్యాలీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. అభిరుచి మధు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**పతాకావిష్కరణ.. వార్డు పర్యటన:** ఈ సందర్భంగా బొమ్మలసత్రం, క్రాంతినగర్ ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం భాజపా సీనియర్ నాయకులు కశెట్టి కృష్ణమూర్తి, ఖాదరాబాద్ నరసింహారావు, డా. ఇంటి ఆదినారాయణ, మేడా మురళీధర్, బెక్కెం నాగేశ్వర్ రెడ్డి కశెట్టి చంద్ర శేఖర్, నిమ్మకాయల సుధాకర్, పసుపుల రవీంద్ర కుమార్ మరియు 400 మంది తో కలిసి క్రాంతినగర్ వార్డులో ఇంటింటి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ** కార్యకర్తలే పార్టీ కి బలమని,పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం శుభపరిణామమని అభిరుచి మధు పేర్కొన్నారు. ఢిల్లీ పార్టీని నంద్యాల జిల్లా లోని ప్రతి గల్లీ లో బలోపేతం చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలోతమ సత్తా చాటడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రుషికేశవ రెడ్డితో పాటు వెంకటేశ్వర రెడ్డి, దత్తన్న, సంపత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు, పెద్దయ్య, సాయి, రోహిత్, సుమంత్, జితేంద్ర, వెంకట్ రెడ్డి సహా సుమారు 300 మంది భాజపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా, పట్టణ కమిటీ నాయకులు, సీనియర్ నేతలు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.











# జర్నలిస్ట్ ల రక్షణ కై ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలి.

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు.



**నందికొట్కూరు మే 3( నంది పత్రిక)** రాష్ట్రం లో జర్నలిస్ట్ ల పై జరుగుచున్న దాడులని అరికట్టడం లో ప్రభుత్వం విఫలం చెందుతుందని వారి జరుగుచున్న దాడులను అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిన్నటి రోజున అనంతపురం లో మనం దినపత్రికలో విలేఖరిగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ అనంతపురంలోని శ్రీ గీతం జూనియర్ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై గత రెండు రోజులుగా వార్తా కథనాలు వ్రాశాడనీ,దీనిని జీర్ణించుకోలేని యాజమాన్యం వారి గుండాలతో శనివారం అనంతపురంలోని లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి విచక్షణ రహితంగా దాడి చేసి, భయభ్రాంతులకు గురిచేసి కాళ్లు మొక్కించుకోవడం జరిగింది చాలా దారుణమైన ఘటన ఈ సంఘటన పై విచారణ చేసి బాద్యులని శిక్షించాలన్నారు. నెలలో రెండు మూడు ఘటనలు ఇలాగే జరుగుచున్నాయని, ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ఉన్న జర్నలిస్ట్ లపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.బవిష్యత్ లో ఇలాంటి సంఘటన లు పునరావుతాం కాకుండా చర్యలు తీసుకోవాలని రక్షణ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. వారి పై జరుగుచున్న దాడుల కు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అండగా ఉంటామన్నారు.

# బిఆర్ఎస్ నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలి.



**కేసముద్రం, మే 03(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల వివక్షత చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ లో నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలని బిఆర్ఎస్ కేసముద్రం మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు.ఆదివారం కేసముద్రం స్టేషన్ లో గల బిఆర్ఎస్ మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్న రైతు సదస్సును కేసముద్రం మండలం నుండి రైతులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ బాధ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని మండల పార్టీ తరుపున పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చూపుతున్న వివక్షత రైతులు పడుతున్న బాధలను అర్థం చేసుకోకుండా ప్రవర్తించడంపై ప్రభుత్వాన్ని మేలుకోల్పడానికి రైతు సదస్సు నిర్వహిస్తున్నామని, బిఆర్ఎస్ ఎప్పటికీ రైతు పక్షపాతి, రైతుల బాధలను తెలియజేయడానికే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సునీల్ నాయక్, ఊకంటి యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రవాణాలో ప్రమాదంలో మృతి చెందిన

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన కాటసాని రామభూపాల్ రెడ్డి.





**కర్నూలు నంది పత్రిక బ్యూరో**....ఓర్వకల్లు మండలంలోని ఓర్వకల్లు పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ కాజముద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే ఏప్రిల్ 30న కర్నూలు చెన్నమ్మ సర్కిల్ వద్ద తన ట్రాక్టర్‌లో పొగాకు బేళ్లు తరలిస్తుండగా, అతివేగంగా వచ్చిన ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, మే 2న చికిత్స పొందుతూ కన్నుమూశారు.ఈ దుర్ఘటన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఇది సాధారణ ప్రమాదం మాత్రమే కాదు, ఉూ× టబాకో కంపెనీ నిర్లక్ష్యం వల్ల జరిగిన దుర్ఘటన. ఓర్వకల్లులోనే గోడౌన్ ఉన్నప్పటికీ స్థానికంగా కొనుగోలు చేయకుండా, రైతులను ఆత్మకూరు, అల్లంపూర్ వంటి దూర ప్రాంతాలకు పొగాకు తరలించమని ఒత్తిడి చేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి” అని విమర్శించారు.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతుల నుంచి స్థానికంగానే పొగాకు కొనుగోలు జరిగేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీది వేముల ప్రభాకర్ రెడ్డి , ఓర్వకల్లు జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్ , కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ,

పాణ్యం మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి , పాణ్యం నియోజకవర్గం ఐటీ విభాగం అధ్యక్షుడు శివ కృష్ణారెడ్డి , తోట పురుషోత్తం రెడ్డి , చంద్ర శేఖర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి

, నాగలింగేశ్వర రెడ్డి , మంజీర్ భాష, బషీర్, భాస్కర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, జెల్ల కృష్ణ,హరి కృష్ణ ,దిలీప్, రాజేష్, అల్లాస్వామి ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..

## రాముల ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులుభార్గవ్ రామ్

**చాగలమర్రి మే 3నంది పత్రిక** మండల పరిధిలోని డి. గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం కమిటీ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు భార్గవ రామ్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులచే యజ్ఞ హోమాలు చేశారు. గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో పచ్చగా ఉండాలని గ్రామస్తులు కోరుకున్నారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాసాపురం దేవస్థానం చతుర్థ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**రుద్రవరం ప్రతినిధి మే 03 (నంది పత్రిక):** రుద్రవరం మండలం కొండమాయపల్లె పంచాయతీ పరిధిలోని వెలగలపల్లె పొలిమేరలో వెలసిన శ్రీ లక్ష్మీగోదాదేవి సమేత శ్రీ వాసాపుర వేంకటేశ్వర స్వామి మరియు మహా త్రిపుర సుందరీ సమేత శ్రీ మానస లింగేశ్వర స్వామి దేవస్థానముల చతుర్థ వార్షికోత్సవాలు ఈ నెల 8 (శుక్రవారం) మరియు 9 (శనివారం) తేదీలలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మానస లింగేశ్వర స్వామి వారికి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మహాన్యాస రుద్రాభిషేకం, వివిధ హోమాలు మరియు పూర్ణాహుతి నిర్వహించి, అనంతరం స్వామివారి కల్యాణం, పల్లకీ సేవ జరిపించనున్నారు. రెండో రోజు శనివారం ఉదయం వేంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు, హోమాలు, కుంభాభిషేకం నిర్వహించి, అనంతరం శ్రీ లక్ష్మీగోదాదేవి సమేత శ్రీ వాసాపుర వేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించనున్నారు. శనివారం మధ్యాహ్నం కోలాట ప్రదర్శన, సాయంత్రం 4 గంటలకు స్వామివారి రథోత్సవం జరగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం స్మార్త పురోహితులు శ్రీ జూటూరు నరసింహ శర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివార్ల తీర్థప్రసాదాలు స్వీకరించి కృపాపాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు. కల్యాణంలో పాల్గొనే దంపతులు నిర్ణీత రుసుము చెల్లించి, సంప్రదాయ దుస్తులలో హాజరుకావాలని, భక్తులందరికీ అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఋణానుబంధం

ఒక యోగి ఒక్కనాడు ఒకరి చెప్పులు వేసుకున్న కారణానికి, మోక్షానికి వెళ్లవలసిన వాడు ఈ ఋణం ఉండిపోవటంతో అతని ఇంట పుత్రుడై, జన్మిస్తాడు.ఋణానుబంధం తీర్చుకోవటానికి ఆ యోగి మళ్ళీ పుడతాడు.జాతకం చూసిన వాడు తలిదండ్రులకు ఒక హెచ్చరిక చేస్తాడు. ఈ బాలుడు మీకు చాలా చాలా తక్కువ రుణపడి ఉన్నాడు.వాడి చేతి నుంచి పైసా కూడా తీసుకోకండి.వాడికి అన్నీ ఇస్తూండండి. అని చెప్తాడు.నాటినుంచీ తల్లిదండ్రులు వానినుంచి ఏమీ ఆశించకుండా పెంచుతారు. పూర్వజన్మ గుర్తున్నందున అతడు వారి రుణంతీర్చే ప్రయత్నం చేస్తూనే ఉంటాడు.పెద్దయ్యాక తండ్రి ఇతడిని రాజుగారి కొలువుకి తీసుకుపోయి ఉద్యోగం ఇమ్మంటాడు.రాజు గారు రాత్రి గస్తీ ఉద్యోగం ఇస్తాడు.అపుడు ప్రతి జాముకీ ఒకసారి ఆ యువకుడు ఇలాటి ఉపదేశాన్ని నిద్రలో ఉన్న వారికి జాగ్తేరహో అనే అర్థంలో ఇస్తాడు.దొంగలంటే ధనం ఎత్తుకుపోయేవారేకాదు.ఇవన్నీ కూడా దుఃఖభాజనాలే సుమా అని చెపుతుంటాడు.ప్రతి జాముకీ ఇలాంటి హితవు ఒకటి చెబుతుండేవాడు..రాజుగారికి రాచకార్యాలతో నిద్రపట్టక తిరుగుతూ ఇవన్నీ విని ఇతడు సామాన్యుడు కాడని గుర్తిస్తాడు. మరునాడు స్వయంగా అతడి ఇంటికి వెళ్లి రాత్రి తాను అన్నీ విన్నాననీ, తన మనసు ప్రశాంతి పొందిందనీ అంటాడు.

పళ్లెంలో వెంట తెప్పించిన ధనాన్ని అతడికి అందిస్తాడు అతడు వెంటనె ఆ ధన రాశిని తల్లికి ఇవ్వగా ఆమె పుత్రోత్సాహంలో నియమం మరచి ఆ పళ్లెం అందుకుంటుంది.వెంటనే అతడు తనువును విడిచి ముక్తి పొందుతాడు. తలిదండ్రులు దుఃఖిస్తే రాజు ఆ యోగి కావలి సమయంలో చెప్పిన ఉపదేశాలు వినిపించి ఓదారుస్తాడు

**సేకరణ : పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (నంది పత్రిక ప్రతినిధి)**

## మోదీ మెచ్చిన ఆదర్శ గ్రామం... ఇక్కడ ఇళ్లలో వంట చేసే పనే లేదు!

గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో ఉన్న చాందన్కి అనే గ్రామం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. ఈ ఊరిలో చాలా ఇళ్లలో ఇప్పుడు వంటగదులు మూతపడ్డాయి. గ్రామస్థులందరూ కలిసి భోజనం చేసేందుకు ఒక సామూహిక వంటశాలను ఏర్పాటు చేసుకున్నారు. వృద్ధాప్యంలో ఒంటరితనాన్ని దూరం చేసి, సామాజిక బంధాలను బలోపేతం చేస్తున్న ఈ వినూత్న ప్రయోగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తన ‘మన్ కీ బాత్‘ కార్యక్రమంలో ప్రశంసించారు.

# కరీంనగర్‌లో కాల్పుల కలకలం.. బంగారు ఆభరణాల దోపిడీ

**కరీంనగర్ బ్యూరో చీఫ్ మే 3 నంది పత్రిక** కరీంనగర్ నగర నడిబొడ్డున పట్టపగలే సాయుధ దోపిడీ జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రముఖ పీఎంజే జ్యువెలరీ షోరూమ్ లక్ష్యంగా చేసుకుని దుండగులు జరిపిన ఈ కాల్పుల ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది.

**సినీ ఫక్కీలో దోపిడీ** కరీంనగర్‌లోని ప్రధాన రహదారిపై ఉన్న పీఎంజే జ్యువెలరీ షాపులోకి ఈరోజు (ఆదివారం) ఉదయం 10 గంటలకు నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. కస్టమర్ల ముసుగులో వచ్చిన వీరు, లోపలికి రాగానే ఆయుధాలు తీసి సిబ్బందిని బెదిరించారు.

**కాల్పుల కలకలం..** షాపు సిబ్బంది అడ్డుకోవడానికి ప్రయత్నించగా, దొంగలు తమ వద్ద ఉన్న తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల శబ్దంతో షోరూమ్ లోపల ఉన్నవారంతా భయంతో పరుగులు తీశారు. దుండగుల దాడిలో ఐదుగురు షోరూమ్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. భద్రతా సిబ్బందిని, సేల్స్ మెన్‌లను భయభ్రాంతులకు గురిచేసిన దొంగలు, షోరూమ్‌లో ప్రదర్శనకు ఉంచిన భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను దోచుకుని పారిపోయారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇద్దరినీ కరీంనగర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించగా.. మరో వ్యక్తి మధుకర్‌ను హైదరాబాద్‌కు తరలించారు.

**పోలీసుల చర్యలు..**

కాల్పుల ఘటన గురించి సమాచారం అందిన వెంటనే కరీంనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు షోరూమ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. జ్యోతి నగర్ గల్లీ నుంచి పారిపోయే క్రమంలో దొంగలు బైకుపై నుంచి కిందపడ్డారు. కంగారులో రెండు బులెట్స్, ఒక మ్యాగజైన్‌ను అక్కడే వదిలేశారు. పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. ఇది దర్యాప్తులో అత్యంత కీలక ఆధారంగా మారనుంది. దోపిడీ దొంగలు ఎటువైపు వెళ్లారు, ఏ వాహనంపై వచ్చారనే విషయాన్ని తెలుసుకోవడానికి నగరంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.

**నగరంలో హై అలర్ట్**

–ఈ ఘటనతో కరీంనగర్ జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరం నుంచి బయటకు వెళ్లే అన్ని రహదారులపై తనిఖీలు చేస్తున్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులను కూడా అప్రమత్తం చేశారు. పట్టపగలే, రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి దోపిడీ జరగడం సంచలనంగా మారింది. దోపిడీ దొంగలు అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన వారా లేక స్థానికులా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు..

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులుపంపిణి చేసిన టిడిపి నాయకుడు భూమా జగత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే3నంది పత్రిక** సియం సహాయకనిధికింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ నియోజకవర్గం సంబంధించి 101 మంది బాధితులకు 44 21195 లక్షల చెక్కులను టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత రెడ్డి పంపిణీ చేశారు. ఆయన ఆదివారంనాడు బాదితులకు చెక్కులను అందజేశారు.చెక్కులనుతీసుకున్న బాదితకుటుంబాలు ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ, భూమా జగత్ రెడ్డికి సియం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



## డాక్టరేట్ పొందిన పాస్టర్ కు సన్మానం..

**చాగలమర్రి మే 3 నంది పత్రిక** చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా పాస్టర్ నందం ఐజాక్ కు ఆంధ్ర క్రిస్టియన్ థియా లాజికల్ కళాశాల డాక్టరేట్ ప్రధానం చేసింది. సికింద్రాబాద్ లోని సిరంపూర్ యూనివర్సిటీలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం చాగలమర్రిలోని సి ఎస్ ఐ చర్చిలో సంఘ సభ్యులు శాలువా కప్పి , పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఐజాక్ మాట్లాడుతూ అంకిత భావం, ఆధ్యాత్మికతతో బోధనలు, విద్య చేసినందుకు డాక్టరేట్ ఇవ్వడం జరిగిందన్నారు. తనకు దేవుని కృప ద్వార డాక్టరేట్ రావడం జరిగిందన్నారు.

## టెక్ వ్యూ 24,000 వద్ద అప్రమత్తత



నిఫ్టీ గత వారం 24,000 వద్ద సైడ్‌వేస్, కన్సాలిడేషన్ ట్రెండ్‌ను కనబరుస్తూ చివరకు వీక్లీ ప్రాతిపదికన స్వల్పంగా 99 పాయింట్ల లాభంతో క్లోజైంది. వారం కనిష్ఠ స్థాయిల్లో క్లోజయి ఎలాంటి సంకేతాలు, కన్సాలిడేషన్ ట్రెండ్‌ను సూచించలేదు. స్పష్టమైన స్వల్పకాలిక దిశకు ఈ వారం ట్రేడింగ్ అత్యంత కీలకంగా ఉండనుంది. నిఫ్టీ గడచిన మూడు వారాలుగా 24,500 వద్ద బలమైన నిరోధాన్ని ఎదుర్కొంటోంది. నిఫ్టీ వరుసగా నాలుగో వారం 24,000 స్థాయిల వద్ద మరోసారి బలమైన పరీక్షను ఎదుర్కోనుంది. ఈ స్థాయిల వద్ద నిలకడగా ముగిస్తేనే అప్‌ట్రెండ్‌ను సూచిస్తుంది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 410 పాయింట్ల లాభంతో 60,000 దిగువన ముగియగా స్మాల్ క్యాప్ ఇండెక్స్ 440 పాయింట్ల లాభంతో క్లోజైంది. బుల్లిష్ స్థాయిలు: నిఫ్టీ సానుకూలత కోసం మైనర్ నిరోధ స్థాయిలైన 24,300 ఎగువన నిలదొక్కుకోవాలి. ఇక్కడ నిలదొక్కుకుంటే 24,500 ఎగువన తదుపరి నిరోధ స్థాయిలుంటాయి. స్వల్పకాలిక దిశను తీసుకునే ముందు ఇక్కడ కన్సాలిడేషన్‌కు అవకాశం ఉంది. స్వల్పకాలిక అప్‌ట్రెండ్ కోసం 24,500–24,600 ఎగువన నిలదొక్కుకోవాలి. బేరిష్ స్థాయిలు: ఒకవేళ రియాక్షన్‌ను కనబరిస్తే 23,800 వద్ద మైనర్ మద్దతు స్థాయిలుంటాయి. ఇక్కడ నిలదొక్కుకోలేక పోతే స్వల్పకాలిక బలహీనతను సూచిస్తుంది. తదుపరి ప్రధాన మద్దతు స్థాయి 23,500 దిగువన ఉంటాయి. గత నెలలో ఈ స్థాయిల నుంచే రికవరీ కనబరిచింది. ఇక్కడ కూడా విఫలమైతే స్వల్పకాలిక బలహీనతను సూచిస్తుంది. బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ గత వారం 1,226 పాయింట్లు నష్టపోయి 54,860 వద్ద క్లోజైంది. సానుకూలత కోసం 55,500 ఎగువన నిలదొక్కుకోవాలి. ఇక్కడ కన్సాలిడేషన్‌కు అవకాశం ఉంది. తదుపరి ప్రధాన నిరోధ స్థాయి 56,100. ఒకవేళ బలహీనతను సూచిస్తే 54,400 వద్ద మద్దతు స్థాయిలుంటాయి. ఇక్కడ స్వల్పకాలిక బలహీనతకు అవకాశం ఉంది.

## ఆస్తులు కొంటున్నారా.. ఇవి చెక్ చేసుకోండి!



చేతిలో నాలుగు రాళ్లు ఉంటే ప్రతి ఒక్కరూ ముందుగా ఏదో ఆస్తి సమకూర్చుకోవాలని అనుకుంటారు. అది భూములు కావచ్చు లేదా ఇల్లు కావచ్చు. అయితే వీటిని కొనే ముందే ఆ ఆస్తికి సంబంధించిన యాజమాన్య హక్కులు, దాన్ని నిరూపించే డాక్యుమెంట్లను పూర్తిగా చెక్ చేసుకోవాలి. లేకపోతే కష్టార్జితమంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది. మాయమాటలతో ఒకే ఆస్తిని ఇద్దరు, ముగ్గురికి అంటగడుతున్న ఈ రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండడం అవసరం. ఈ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఆస్తులు కొనేటప్పుడు ప్రతి ఒక్కరూ ఈ డాక్యుమెంట్లను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలి. అవేమిటంటే..టైటిల్, యాజమాన్య పత్రాలు: ఈ పత్రాలు మీరు కొనబోయే ఆస్తి ఎవరి పేరు మీద ఉంది? చట్టబద్ధంగా దాని యజమాని ఎవరు? వివాదాలు లేకుండా ఆ ఆస్తిని ఇతరులకు బదిలీ చేయవచ్చా? అనే విషయాలు తెలుస్తాయి. ఆస్తి కొనుగోలుదారుడితో పాటు ఆ ఆస్తి కొనుగోలుకు రుణాలు ఇచ్చే బ్యాంకులు కూడా తప్పనిసరిగా ఈ డాక్యుమెంట్లను చెక్ చేసుకోవాలి. ఇందుకోసం ప్రాపర్టీ అంశాలపై గట్టి పట్టు ఉన్న లాయర్ సేవలు తీసుకుంటే మరింత మంచిది.సేల్ డీడ్: ఈ డాక్యుమెంట్ ద్వారా మీరు కొనబోయే ఆస్తి.. ప్రస్తుత అమ్మకందారుడికి ఎలా వచ్చిందనే విషయం తెలుస్తుంది. ఇందులో ఈ ఆస్తి అమ్మకందారుడికి కొనుగోలు, గిఫ్ట్‌గా లేదా వారసత్వం ఈ మూడింటిలో ఎలా వచ్చిందనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ : ఈ సర్టిఫికెట్ ద్వారా మీరు కొనబోయే ఆస్తిపై తీసుకున్న రుణాల చరిత్ర, తనఖా వివరాలు, న్యాయపరమైన వివాదాల చరిత్ర తెలుస్తుంది. కొనబోయే ఆస్తి ఉన్న ప్రాంత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నుంచి 13 నుంచి 30 సంవత్సరాల కాలానికి ఈ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ తీసుకోవడం మంచిది. దీనివల్ల మీరు కొనే ఆస్తి గతంలో ఎవరెవరి పేరు మీద ఉంది? ఎప్పుడెప్పుడు చేతులు మారింది? అనే విషయాలు తెలుస్తాయి. మదర్ డీడ్ : దీని ద్వారా మీరు కొనబోయే ఆస్తి లేదా భూమి తొలి యజమాని ఎవరో తెలుసుకోవచ్చు. మ్యుటేషన్/ల్యాండ్ రికార్డులు: ఈ రికార్డులు స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో లభిస్తాయి. వీటి ద్వారా మీరు కొనబోయే ఆస్తి తాజా యాజమాన్య వివరాలు తెలుసుకోవచ్చు. ఖాతా/మునిసిపల్ రికార్డులు: స్థానిక తహసీల్దార్ లేదా మునిసిపల్ అధికారుల వద్ద ఈ రికార్డులు లభిస్తాయి. వీటి ద్వారా కూడా ఆస్తులు ఎవరి పేరు మీద ఉన్నాయో తెలుసుకోవచ్చు. పవర్ ఆఫ్ అటార్నీ: పవర్ ఆఫ్ అటార్నీ (పీఓఏ) ద్వారా అమ్మకానికి పెడితే ఈ పత్రాన్ని మరింత జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి. ఆస్తి యజమాని నిజంగానే ఆ వ్యక్తికి తన ఆస్తి అమ్మకం కోసం పీఓఏ ఇచ్చాడా? ఇస్తే దానిపై సంతకాలు అసలు యజమానివేనా? అని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలి. ఇక్కడ ఆస్తి యజమాని బతికి ఉంటే అతడు రాసిన ఆఖరి పీఓఏ మాత్రమే కోర్టుల్లో చెల్లుబాటవుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రిజిస్టర్డ్ పీఓఏ ఉంటే మరింత భద్రత ఉంటుంది.ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ : ఇల్లు లేదా ఫ్లాట్ కొంటుంటే స్థానిక సంస్థల నుంచి దాని నిర్మాణం పూర్తయి, నివాసానికి అనుగుణంగా ఉన్నట్టు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు. బిల్డర్ లేదా ఆ ఇల్లు, ఫ్లాట్ అమ్మే యజమాని నుంచి ఈ సర్టిఫికెట్ కాపీ తీసుకుని తప్పనిసరిగా చెక్ చేసుకోవాలి.ల్యాండ్ అండ్ ప్రాపర్టీ యూజ్ అప్రూవల్స్ : మీరు కొనే ఇల్లు లేదా ప్రాపర్టీ యాజమాన్య హక్కు పత్రం ఉన్నంత మాత్రాన సరిపోదు. వాటిని నిర్మించిన భూమి, ప్రాపర్టీకి అవసరమైన ల్యాండ్ యూజ్, కన్వర్షన్, లే అవుట్, బిల్డింగ్ ప్లాన్ అనుమతులు ఉన్నాయో లేవో కూడా చెక్ చేసుకోవాలి. కన్‌స్ట్రక్షన్ , పొసెషన్ సర్టిఫికెట్లు: ఈ సర్టిఫికెట్ల ద్వారా మీరు కొనే ఇల్లు లేదా ఫ్లాట్ అనుమతులకు లోబడే నిర్మించారా? డీవియేషన్లు ఏమైనా ఉన్నాయా? ఆ ఇల్లు లేదా ఫ్లాట్ నివాస యోగ్యమేనా అనే విషయాలు తెలుస్తాయి.రెగ్యులేటరీ, ప్రాజెక్టు స్థాయి అనుమతులు: మీరు కొనే ఇల్లు లేదా ఫ్లాట్ ఉన్న వెంచర్ రెరా రిజిస్ట్రేషన్, స్థానిక సంస్థల అనుమతులు, అగ్నిమాపక, నీటి సరఫరా వంటి శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) వివరాలు కూడా చెక్ చేసుకోవాలి. ఆర్థిక, బకాయిల పత్రాలు: ఇప్పటికే వేరొకరి యాజమాన్యంలో ఉన్న ఇల్లు లేదా ఫ్లాట్ కొంటుంటే చెల్లించిన ప్రాపర్టీ ట్యాక్స్ రసీదులు, విద్యుత్, వాటర్ బిల్లులు చెక్ చేసుకోవాలి. అలాగే హోమ్ లోన్‌లో ఉన్న ఇల్లయితే ఆ రుణం పూర్తిగా చెల్లించినట్టు రుణం ఇచ్చిన బ్యాంకు జారీ చేసిన ఎన్‌ఓసీ చెక్ చేసుకోవాలి. హౌసింగ్ సొసైటీ నుంచి కూడా నో డ్యూస్ సర్టిఫికెట్ తీసుకోవాలి.

## స్థిరంగా బంగారం ధరలు..

గత కొన్ని రోజులుగా పెరుగుతూ వెళ్లిన బంగారం ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతుండడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభిస్తోంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాలతో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఆదివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,930గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,350గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,51,230గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,500గా ఉంది

## బైర్మల్ స్ట్రీట్ దోపిడీ కేసు ఛేదన

### నిందితుడి అరెస్ట్, రూ.20,000 నగదు, స్కూటీ స్వాధీనం



**నంద్యాల క్రైం, మే03(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు, నంద్యాల ఎస్డిపిఓ ఎం.జావళి పర్యవేక్షణలో నంద్యాల జిల్లా, నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ రెడ్డి వారి సిబ్బంది కలిసి, నంద్యాల టౌన్ లో దారిన పోతున్న ఫిర్యాదుదారున్నీని బెదిరించి డబ్బులు తీసుకున్న నిందితుడిని అరెస్టు చేసి. అతని నుండి 20 వేల రూపాయల నగదు, నేరానికి ఉపయోగించిన స్కూటిని స్వాధీనము చేసుకోడమయినది. 22.04.2026 వ తేదీ ఉదయం సుమారు 11.35 గంటల సమయంలో, గడివేముల మండలం, కరిమద్దెల గ్రామానికి చెందిన గడిగరేవుల వెంకట స్వామి వరి దాన్యం విక్రయం ద్వారా వచ్చిన రూ.20,000/– నగదుతో టీవీ కొనుగోలు నిమిత్తం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చి, అక్కడి నుండి నంద్యాల 1 వ టౌన్ పీస్ పరిధిలోని బైర్మల్ స్ట్రీట్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, శిరీష ఆసుపత్రి సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి, స్కూటీతో వెనుక నుండి ఢీకొట్టి, గాయాలు కలిగించి, అతనిని చంపుతాను అని బెదిరించి, అతని వద్ద ఉన్న రూ.20,000/– నగదును దోచుకున్నాడన్న ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా, నంద్యాల 1 టౌన్ పీస్ నందు కేసు నమోదు చేసి, దర్యాప్తు సమయంలో సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు సేకరించి, ముద్దాయి గురించి రాబడిన సమాచారం మేరకు ఆదివారం నంద్యాల టౌన్ చెరువు కట్ట వద్ద వాహన తనిఖీలో భాగంగా షేక్ షఫీ, వయసు 46 సం.లు, తండ్రి పేరు: మహబూబ్ బాష, పెద్ద మసీదు వీధి, పోరుమామిళ్ల గ్రామం మరియు మండలం,¯హ= కడప జిల్లా. ప్రస్తుతము మక్కా మసీద్ దగ్గర, చాగలమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా. అను వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి బాధితుని బెదిరించి తీసుకున్న 20 వేల రూపాయల నగదు, నేరానికి ఉపయోగించిన స్కూటిని స్వాధీనం చేసుకోవడమైనది..

## తెలుగు గంగ కాలువలో పడిన టిప్పర్ అదృశ్యం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 3 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కృష్ణ నంది సమీపంలో తెలుగు గంగ కాలువలో పడిపోయిన టిప్పర్ అదృశమైంది. మూడు రోజుల క్రితం అధికంగా మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి కాలువలోకి వెళ్లిపోయింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో తెలుగు గంగ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి తర్వాత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మూడు రోజుల నుండి కాలువలోనే పడి ఉన్న టిప్పర్ ను బయటికి తీసేందుకు ప్రయత్నాలు చేశారు. ఆదివారం సాయంత్రం పొద్దుపోయిన తర్వాత మరో టిపర్ను ఆ ప్రాంతానికి తెచ్చుకొని కాలవలో నుండి టిప్పర్ను బయటకు తీశారు. ఎవరు ఊహించని రీతిలో గట్టుపై ఎక్కించిన టిప్పర్ డ్రైవర్ అక్కడి నుండి టిప్పర్ తో సహా అదృశమైపోయాడు. టిప్పర్ బయటికి తీసే సమయంలో తెలుగు గంగకు చెందిన అధికారులు అక్కడ ఉన్నారా? లేదా? అన్న విషయం తెలియాల్సి ఉంది. గత కొద్ది రోజుల నుండి ఈ ప్రాంతంలో నుండి మట్టిని తరలిస్తున్న మాఫియా దారులు డీకేటి పొలాలకు రాయల్టీ తెచ్చుకొని మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకున్నారని తెలుస్తోంది. అవి పట్టాదారు భూములా? లేక డికెటి భూములా? అన్న విషయాలను రెవిన్యూ శాఖ నిగ్గు తేల్చాల్సి ఉంది

## శతమానం భవతి....

### నామకరణం సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గంగులనాని



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 3 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో ఆదివారం వైసీపీ నాయకుడు కొత్తూరు సునీల్ కుమార్.. కుమార్తె నామకరణం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, మాజీఎ మ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి లు సునీల్ కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు అమ్మవారి శాల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ లింగమయ్య వీధి మాజీ కౌన్సిలర్ కొత్తూరు వరాలమ్మ, , వైసీపీ నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి భాస్కర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి,మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుతోమ్మంద్రు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి, రాముల విగ్రహ ప్రతిష్ట..

### మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గంగులనాని



**చాగలమర్రి, మే 3 నంది పత్రిక** చాగలమర్రి మండలంలోని ఢీ వని పెంట గ్రామంలో ఆదివారం గణపతి, రాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రత్యేకపూజ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా ఆహ్వానించారు. ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, మండలంలోని వివిధ నాయకులు పాల్గొన్నారు.

నంది పత్రిక

సోమవారం 04 - 05 -2026

# రైజర్స్‌ను కూల్చేశారు

బ్యాటర్ల వైఫల్యంతో.. సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస ఐదు విజయాలకు బ్రేక్ పడింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వరుణ్ చక్రవర్తి (3/36), సునీల్ నరైన్ (2/31) స్పిన్ మాయాజాలంతోపాటు అంగ్‌క్రిష్ రఘువంశీ (47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 59) అర్ధ శతకంతో అదరగొట్టడంతో.. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 7 వికెట్లతో సన్‌రైజర్స్‌కు ఝలకిచ్చింది. తొలుత సన్‌రైజర్స్ 19 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ ఆలౌటవడం ఇదే తొలిసారి. హెడ్ (28 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 61) అర్ధ శతకంతో ఆకట్టుకోగా, ఇషాన్ కిషన్ (29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 42) ఫర్వాలేదనిపించాడు. కార్తీక్ త్యాగి 2 వికెట్లు తీశాడు. ఛేదనలో కోల్‌కతా 18.2 ఓవర్లలో 169/3 స్కోరు చేసి గెలిచింది. ఓపెనర్లు రహానె (43), అలెన్ (13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 29) తొలి వికెట్‌కు 49 రన్స్ జోడించారు. అలెన్‌ను కమిన్స్ అవుట్ చేసినా.. రఘువంశీ, రహానె రెండో వికెట్‌కు 84 రన్స్ జోడించడంతో కోల్‌కతా గెలుపు దిశగా సాగింది. రహానెను సకీబ్, రఘువంశీని శివాంగ్ వెనక్కిపంపారు. కానీ, రింకూ (11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సర్‌తో 22 నాటౌట్), గ్రీన్ (3 నాటౌట్) పది బంతులుండగానే మ్యాచ్‌ను గెలిపించారు. పేకమేడలా..: హెడ్, ఇషాన్ దూకుడుగా ఆడడంతో.. ఒక దశలో 105/1తో భారీ స్కోరు చేసేలా కనిపించిన సన్‌రైజర్స్.. స్పిన్నర్లు వరుణ్, నరైన్ దెబ్బకు 10.1 ఓవర్లలో 60 పరుగులు మాత్రమే జోడించి మిగతా 9 వికెట్లు చేజార్చుకొంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న రైజర్స్‌కు ఓపెనర్లు అభిషేక్ (15), హెడ్ తొలి వికెట్‌కు 22 బంతుల్లో 44 పరుగుల భాగస్వామ్యంతో అదిరే ఆరంభాన్నిచ్చారు. అయితే, నాలుగో ఓవర్లోనే అభిషేక్‌ను త్యాగి క్యాచవుట్ చేసినా.. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్, హెడ్ దీటుగా ఆడడంతో పవర్‌ప్లేను రైజర్స్ 71/1తో ముగించింది. ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న హెడ్.. 9వ ఓవర్‌లో వరుణ్ బౌలింగ్‌లో అవుటవ దంతో.. రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక, 11వ ఓవర్లో గ్రీన్ బౌలింగ్‌లో పావెల్ అందుకొన్న అద్భుత క్యాచ్‌తో క్లాసెన్ (11) వెనుదిరగడంతో




రైజర్స్ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. స్మరణ్ (4), అనికేత్ (6), సలీల్ (2), కెప్టెన్ కమిన్స్ (10), శివాంగ్ (1), హర్షల్ (6) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు.

**స్కోరుబోర్డు** సన్‌రైజర్స్: అభిషేక్ (సి) గ్రీన్ (బి) త్యాగి 15, హెడ్ (సి) గ్రీన్ (బి) వరుణ్ 61, ఇషాన్ (సి) అనుకూల్ (బి) నరైన్ 42, క్లాసెన్ (సి) పావెల్ (బి) గ్రీన్ 11, స్మరణ్ (సి) రహానె (బి) వరుణ్ 4, అనికేత్ (సి) రహానె (బి) వరుణ్ 6, సలీల్ (బి) నరైన్ 2, కమిన్స్ (సి అండ్ బి) అనుకూల్ 10, శివాంగ్ (సి) రఘువంశీ (బి) వైభవ్ 1, హర్షల్ (సి) వైభవ్ (బి) త్యాగి 6, మలింగ (నాటౌ ట్) 2; ఎక్స్‌ట్రాలు: 5; మొత్తం: 19 ఓవర్లలో 165 ఆలౌట్; వికెట్ల పతనం: 1-44, 2-105, 3-117, 4-122, 5-135, 6-139, 7-148, 8-156, 9-156, 10-165; బౌలింగ్: నరైన్ 4-0-31-2, వైభవ్ 3-0-25-1, కార్తీక్ త్యాగి 4-0-30-2, గ్రీన్ 3-0-34-1, వరుణ్ 4-0-36-3, అనుకూల్ 1-0-8-1.

కోల్‌కతా: రహానె (సి) స్మరణ్ (బి) సకీబ్ 43, అలెన్ (సి) క్లాసెన్ (బి) కమిన్స్ 29, రఘువంశీ (సి) మలింగ (బి) శివాంగ్ 59, రింకూ (నాటౌట్) 22, గ్రీన్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 18.2 ఓవర్లలో 169/3; వికెట్ల పతనం: 1-49, 2-133, 3-151; బౌలింగ్: అభిషేక్ 2-0-14-0, కమిన్స్ 4-0-47-1, మలింగ 3.2-0-42-0, శివాంగ్ 4-0-31-1, హర్షల్ 2-0-17-0, సకీబ్ 3-0-17-1.

## హోల్డర్ దెబ్బకు పంజాబ్ విలవిల.. చివరికి ఓ మోస్తరు స్కోరు

**గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్**

**నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 పరుగులు**

**సూర్యాంశ్ షెడ్గే 29 బంతుల్లో 57 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్**

**గుజరాత్ బౌలర్లలో 4 వికెట్లతో చెలరేగిన జాసన్ హోల్డర్**

**ఆరంభంలో వికెట్లు కోల్పోయినా పోరాడగలిగే స్కోర్ చేసిన పంజాబ్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓ మోస్తరు స్కోరు సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్, నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. యువ బ్యాటర్ సూర్యాంశ్ షెడ్గే (57) మెరుపు అర్ధశతకంతో జట్టును ఆదుకున్నాడు. గుజరాత్ బౌలర్ జాసన్ హోల్డర్ నాలుగు వికెట్లతో పంజాబ్‌ను కట్టడి చేశాడు.నరేంద్ర మోదీ స్టేడియంలో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న గుజరాత్ బౌలర్లు ఆరంభంలోనే విరుచుకుపడ్డారు. మహ్మద్ సిరాజ్, కగిసో రబాడ ధాటికి పంజాబ్ 36 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (19) సహా టాపార్డర్ బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన సూర్యాంశ్ షెడ్గే, మార్కస్ స్టోయినిస్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 79 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ముఖ్యంగా సూర్యాంశ్ కేవలం 29 బంతుల్లో 3 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 57 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. స్టోయినిస్ కూడా 31 బంతుల్లో 40 పరుగులతో రాణించాడు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడిని హోల్డర్ విడదీశాడు. ఆ తర్వాత కూడా క్రమం తప్పకుండా వికెట్లు తీసి పంజాబ్ జోరుకు బ్రేకులు వేశాడు. గుజరాత్ బౌలర్లలో జాసన్ హోల్డర్ 4 ఓవర్లలో 24 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టగా, సిరాజ్, రబాడ చెరో రెండు వికెట్లు తీశారు. దీంతో గుజరాత్ టైటాన్స్ ముందు పంజాబ్ 164 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.



# గుజరాత్ హ్యాట్రిక్



స్వల్ప ఛేదనే అయినా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆఖరి ఓవర్‌లో గట్టెక్కింది. అటు తమ బ్యాటర్లు విఫలమైన చోట పంజాబ్ బౌలర్లు పోరాడినా ఫలితం దక్కలేదు. సాయి సుదర్శన్ (41 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సర్‌తో 57), వాషింగ్టన్ సుందర్ (23 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సర్‌తో 40 నాటౌ ట్) కీలక ఇన్నింగ్స్‌తో గుజరాత్‌ను ఆదుకున్నారు. దీంతో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ 4 వికెట్లతో నెగ్గింది. పంజాబ్‌కిది వరుసగా రెండో ఓటమి కాగా.. టైటాన్స్‌కు హ్యాట్రిక్ గెలుపు. ముందుగా పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 పరుగులు చేసింది. సూర్యాన్ష్ షెడ్గే (29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 57), స్టొయినిస్ (31 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సర్‌తో 40) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' హోల్డర్‌కు 4.. రబాడ, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో గుజరాత్ 19.5 ఓవర్లలో 167/6 స్కోరు చేసి గెలిచింది. అర్ష్‌దీప్, వైశాక్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. కెప్టెన్ గిల్ (5) విఫలమైనా.. సుదర్శన్, బట్లర్ (26) రెండో వికెట్‌కు 53 రన్స్ జోడించారు. అయితే ఆఖర్లో పంజాబ్ పట్టు బిగించడంతో కాస్త ఉత్కంఠ నెలకొంది. 6 బంతుల్లో 11 పరుగులు కావాల్సిన వేళ ఐదో బంతిని సుందర్ సిక్సర్‌గా మలచి మ్యాచ్‌ను ముగించాడు. ఆదుకున్న సూర్యాన్ష్-స్టొయినిస్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ ఈ సీజన్‌లో తొలిసారి తడబడింది. పేసర్లు హోల్డర్, రబాడ, సిరాజ్‌ల ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన వేళ.. సూర్యాన్ష్, స్టొయినిస్ అద్భుతంగా ఆదుకున్నారు. దీంతో జట్టు కాస్త సవాల్ విసిరే స్కోరు చేయగలిగింది. ముందుగా భీకర ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ప్రియాన్ష్ (2), కూపర్ (0)లను సిరాజ్ తొలి ఓవర్‌లోనే వెనక్కిపంపాడు. కెప్టెన్ శ్రేయాస్ (19), ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (15) కొద్దిసేపు క్రీజులో నిలిచి మూడో వికెట్‌కు 33 రన్స్ జోడించారు. అటు పరుగులు రావడం కూడా కష్టంగా మారగా.. 47/5 స్కోరుతో పంజాబ్ తీవ్ర కష్టాల్లో పడింది. ఈ దశలో సూర్యాన్ష్ ఎదురుదాడికి దిగాడు. అతడికి స్టొయినిస్ సహకరించడంతో స్కోరుబోర్డులో కదలిక వచ్చింది. 14వ ఓవర్‌లో సూర్యాన్ష్ 6,6,4,4,6తో 27 రన్స్ రాబట్టగా జట్టు స్కోరు వంద దాటింది. దీంతో అతను 24 బంతుల్లోనే తన తొలి హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కానీ 16వ ఓవర్లో సూర్యాన్ష్‌ను రబాడ అవుట్ చేయడంతో ఆరో వికెట్‌కు 79 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. ఇక 18వ ఓవర్‌లో స్టొయినిస్, బార్ట్‌లెట్ (0)లను వరుస బంతుల్లో హోల్డర్ పెవిలియన్‌కు చేర్చి ప్రత్యర్థి పరుగుల వేగానికి బ్రేక్ వేశాడు. ఆఖరి ఓవర్‌లో యాన్సెన్ (20) 6,4తో 14 పరుగులు రాగా, జట్టు స్కోరు కూడా 160 దాటింది.

**స్కోరుబోర్డు**

పంజాబ్: ప్రియాన్ష్ (సి) నిషాంత్ (బి) సిరాజ్ 2, ప్రభ్‌సిమ్రన్ (సి) సుతార్ (బి) రబాడ 15, కూపర్ (సి) బట్లర్ (బి) సిరాజ్ 0, శ్రేయాస్ (బి) హోల్డర్ 19, వధేరా (సి) బట్లర్ (బి) హోల్డర్ 0, సూర్యాన్ష్ (సి) బట్లర్ (బి) రబాడ 57, స్టొయినిస్ (సి) వాషింగ్టన్ (బి) హోల్డర్ 40, యాన్సెన్ (సి) గిల్ (బి) రషీద్ 20, బార్ట్‌లెట్ (బి) హోల్డర్ 0, వైశాక్ (నాటౌట్) 1, అర్ష్‌దీప్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 20 ఓవర్లలో 163/9; వికెట్ల పతనం: 1-2, 2-2, 3-35, 4-36, 5-47, 6-126, 7-141, 8-141, 9-162; బౌలింగ్: సిరాజ్ 4-0-28-2, రబాడ 4-1-22-2, హోల్డర్ 4-0-24-4, అర్షద్ 3-0-29-0, రషీద్ 4-0-32-1, మానవ్ సుతార్ 1-0-27-0.

గుజరాత్: సాయి సుదర్శన్ (సి) బార్ట్‌లెట్ (బి) వైశాక్ 57, గిల్ (సి) కూపర్ (బి) అర్ష్‌దీప్ 5, బట్లర్ (సి) శ్రేయాస్ (బి) వైశాక్ 26, నిషాంత్ (సి) వైశాక్ (బి) స్టొయినిస్ 15, వాషింగ్టన్ (నాటౌట్) 40, తెవాటియా (సి) బట్లర్ (బి) యాన్సెన్ 2, హోల్డర్ (సి) కూపర్ (బి) అర్ష్‌దీప్ 5, అర్షద్ (నాటౌట్) 8, ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 19.5 ఓవర్లలో 167/6; వికెట్ల పతనం: 1-16, 2-69, 3-94, 4-124, 5-140, 6-152; బౌలింగ్: బార్ట్‌లెట్ 4-0-38-0, అర్ష్‌దీప్ 4-0-24-2, యాన్సెన్ 4-0-33-1, వైశాక్ 4-0-31-2, స్టొయినిస్ 2.5-0-26-1, చాహల్ 1-0-13-0.

## సొంతగడ్డపై సన్‌రైజర్స్ ఇలా ఓడిపోయింది!

**ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన కేకేఆర్.. హైదరాబాద్ ఓటమి**

**ఉప్పల్ లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన కోల్‌కతా**

**ట్రావిస్ హెడ్ మెరుపు హాఫ్ సెంచరీ వృథా**

**అంగ్‌క్రిష్ రఘువంశీ కీలక హాఫ్ సెంచరీతో రాణింపు**

**మూడు వికెట్లతో సన్‌రైజర్స్‌ను దెబ్బతీసిన వరుణ్ చక్రవర్తి**

సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతగడ్డపై ఓటమిని చవిచూసింది. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 19 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ కాగా, కోల్‌కతా 18.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్‌కు ఓపెనర్ ట్రావిస్ హెడ్ (28 బంతుల్లో 61) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. 9 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగిపోయాడు. అయితే, హెడ్ ఔటైన తర్వాత సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. ఇషాన్ కిషన్ (42) కాసేపు నిలబడ్డా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో రైజర్స్ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3 వికెట్లతో సన్‌రైజర్స్‌ను దెబ్బ తీయగా, సునీల్ నరైన్, కార్తీక్ త్యాగి చెరో రెండు వికెట్లు పడగొట్టారు. 166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాకు కూడా మంచి ఆరంభం లభించింది. ఫిన్ అలెన్ (29) వేగంగా ఆడగా, కెప్టెన్ అజింక్యా రహానే (43) నిలకడగా రాణించాడు. యువ బ్యాటర్ ఆంగ్‌క్రిష్ రఘువంశీ (59) కీలక హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడు. చివర్లో రింకూ సింగ్ (22*) తనదైన శైలిలో మెరుపులు మెరిపించి మరో 10 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో కమిన్స్, శివంగ్ కుమార్, సాకిబ్ హుస్సేన్ తలో వికెట్ తీశారు. కాగా, కోల్ కతా నైట్ రైడర్స్ కు ఇది వరుసగా మూడో విజయం కావడం విశేషం. అదే సమయంలో వరుసగా 5 విజయాల తర్వాత సన్ రైజర్స్ కు ఇదే తొలి ఓటమి.



# మిట్టల్ చేతికి రాజస్థాన్ రాయల్స్

జైపూర్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో మరో అపర కుబేరుడు భాగస్వామ్యం కానున్నాడు. బ్రిటన్‌కు చెందిన ప్రవాస భారతీయుడు లక్ష్మీ మిట్టల్ కుటుంబం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీని దక్కించుకుంది. ఈ ఏడాది మార్చిలో ఈ జట్టు కొనుగోలు కోసం కల్ సోమానీ గ్రూప్ రూ.15,300 కోట్లతో బిడ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే నిధులు సమీకరించుకోవడంలో విఫలమైన సోమానీ గ్రూప్ పోటీ నుంచి వైదొలగింది. దీంతో తాజాగా లక్ష్మీ మిట్టల్ అతడి కుమారుడు ఆదిత్య మిట్టల్, అదార్ పూనావాలాలతో కూడిన గ్రూప్ రూ.15,660 కోట్ల అత్యధిక ధరతో బిడ్ వేసింది. తాజా ఒప్పందంలో మిట్టల్ ఫ్యామిలీకి 75 శాతం, పూనావాలాకు 18శాతం, మనోజ్ బదాలేకు 7శాతం వాటాలు ఉంటాయి. అలాగే పార్ల్ రాయల్స్, బార్బడోస్ రాయల్స్ జట్ల యాజమాన్య హక్కులు కూడా ఈ డీల్‌లో భాగం కానున్నాయి.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com